



సైకిల్ సింబల్ చూపుతున్న చంద్రబాబునాయుడు

మేటి నగరంగా విశాఖ

హైదరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేస్తా..

- ఐదేళ్లలో వైసీపీ గెద్దలు దోచుకున్న భూములన్నీ స్వాధీనం చేసుకుంటాం
- నిజమైన వారసులకు తిరిగిస్తాం
- ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తాం
- భూకబ్జాదారులపై ఉక్కుపాదం మోపుతాం
- శాంతిభద్రతలకు తొలి ప్రాధాన్యం
- విశాఖ సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు

విశాఖపట్నం, మే 9 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌ను ప్రపంచం గుర్తించేలా అభివృద్ధి చేసినట్టుగానే విశాఖను అన్ని విధాలా అభివృద్ధి చేసి దేశంలోనే మేటి నగరంగా తీర్చిదిద్దుతానని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. రెండున్నర దశాబ్దాల కిందట హైదరాబాద్‌లో ఐటీని ప్రమోట్ చేస్తే అందరు వింతగా చూశారని పేర్కొంటూ...ఇప్పుడు ప్రపంచంలో ఆ నగరం తనకంటూ గుర్తింపు తెచ్చుకుందని, అందులో తన పాత్ర ఉండడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. అదే స్థాయిలో విశాఖను అభివృద్ధి చేయడమే కాకుండా అన్ని వర్గాలు జీవించేలా, అత్యంత నివాసయోగ్యమైన నగరంగా మారుస్తానని పేర్కొన్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి సీతంపేట జంక్షన్‌లో జరిగిన సభలో పాల్గొన్న చంద్రబాబునాయుడు, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే విశాఖ అభివృద్ధి, ఉపాధి, శాంతిభద్రతలు, ప్రజలకు రక్షణ వంటి అనేక అంశాలకు సంబంధించి అనర్గళంగా మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు తరువాత నగరంలో శాంతిభద్రతలకు పెద్దపీట వేసి ప్రజాస్వామ్యం పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. విశాఖ ఎయిర్‌పోర్టులోకి రౌడీలను తీసుకువచ్చి, తనను అడ్డుకున్న వ్యక్తి విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, అటువంటి రౌడీలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాదర్బార్ నిర్వహించేందుకు వచ్చిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను నగర బహిష్కరణ చేసిన వైసీపీ పాలకులు నగరంలో అనేక అరాచకాలకు పాల్పడ్డారన్నారు.

ఐదేళ్లుగా దోపిడీకి గురైన విశాఖ

గడచిన ఐదేళ్లలో వైసీపీ గెద్దలు నగర ప్రజల నుంచి దోచుకున్న ఆస్తులను స్వాధీనం చేసుకుని, నిజమైన వారసులకు అప్పగిస్తామన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తామని, కబ్జాదారులు వారి జోలికి వస్తే ఉక్కుపాదం మోపుతామన్నారు. యువత ... మిగతా 8వ పేజీలో


విశాఖలోని సీతంపేట జంక్షన్‌లో జరిగిన సభకు హాజరైన అశేష ప్రజానీకం


విద్యుద్దీపాలంకరణలో సింహగిరి

నేడే నిజరూపంలో భక్తులకు అప్పన్న దర్శనం

ఉత్సవానికి వేళాయె..



- తెల్లవారుజామున 4 గంటల నుంచి సామాన్య భక్తులకు అనుమతి
- ఏర్పాట్లు పూర్తి...లక్ష మంది వస్తారని అధికారుల అంచనా

సింహాచలం, మే 9: సింహాచలం వరాహ లక్ష్మీనృసింహస్వామి శుక్రవారం భక్తులకు నిజరూపంలో దర్శనం ఇవ్వనున్నారు. దీనినే చందనోత్సవంగా పేర్కొంటారు. ఏటా వైశాఖమాస శుక్లపక్ష తదియనాడు భక్తులకు నిజరూప దర్శనం కలిపించడం షట్‌చక్రవర్తులలో ఒకరైన పురూరవుని కాలం నుంచి ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలోనే శుక్రవారం అప్పన్న నిజరూప దర్శనానికి అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఉత్సవంలో భాగంగా తెల్లవారుజామున ఒంటి గంటకు సుప్రభాత సేవతో స్వామిని మేల్కొలుపుతారు. ఆ తరువాత వేద మంత్రోచ్చారణల నడుమ ఆలయ వైదికులు వెండి బొరిగెలతో స్వామి వారిపై ఏడాది పొడవునా కప్పబడి ఉండే చందనం తొలగిస్తారు. అనంతరం సుమారు మూడు గంటలకు ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతి రాజు, ఆయన కుటుంబ సభ్యులకు దర్శనం కల్పిస్తారు. నాలుగు గంటల నుంచి సాధారణ భక్తులకు దర్శనాలు కల్పించాలని నిర్ణయించారు. భక్తుల దర్శనాల అనంతరం రాత్రి సంప్రదాయపరులైన శ్రీవైష్ణవస్వాములచే సహస్ర ఘటాలతో పవిత్ర గంగధార జలాలతో, పంచామృతాలతో, ఫలరసాలతో అభిషేకాలు జరుపుతారు. ఆ కార్యక్రమం పూర్తయిన తరువాత తొలివిడత మూడు మణుగుల చందనాన్ని స్వామికి అర్చకులు సమర్పిస్తారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలను దేవదాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికల్ వలవెన్ సమర్పించనున్నారు. చందనోత్సవానికి సుమారు లక్షకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నట్టు అంచనా వేసిన అధికారుల బృందం జిల్లా కలెక్టర్ డా.ఎం.మల్లికార్జున పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తోంది. భక్తుల కోసం ప్రత్యేకంగా క్యూ మార్గాలను ఏర్పాటుచేశారు. తాగునీరు సరఫరా, పారిశుధ్య నిర్వాహణ, రవాణా సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకున్నారు.

తీరం వద్ద మత్స్యకారుల నిరసన

వంటా, తిండి, నిద్ర అక్కడే..

- సాగు చేస్తున్న భూమిలోని జీడి మామిడి, సరుగుడు చెట్ల నరికివేతపై ఆందోళన


పూడిమడక సముద్ర తీరం వద్ద టెంట్ వేసుకొని ఉంటున్న మత్స్యకారులు

అచ్యుతాపురం, మే 9: న్యాయం కోసం మత్స్యకారులు ఉద్యమించారు. తాము 40 ఏళ్లుగా సాగు చేస్తున్న భూమిలోని జీడి మామిడి, సరుగుడు చెట్లు నరికి గ్రావెల్ అక్రమ రవాణా చేస్తున్నారని, కనీసం తమకు నోటీసులు కూడా ఇవ్వకుండా తమ భూములు ఆక్రమించుకున్నారని మత్స్యకార మహిళలు ఆందోళన చేస్తున్నారు. పూడిమడక సర్వే నంబరు 134/2, 135 సర్వే నంబర్లలో అంగ కామేశ్వరి, పేర్ల మంగ, చేపల లక్ష్మి, పేర్ల బాపనమ్మ గత నలభై ఏళ్లుగా సుమారు ఎనిమిది ఎకరాల్లో సాగు చేస్తున్నారు. పూడిమడక హార్బర్ కోసం వీరి భూముల్లో చెట్లు నరికి రోడ్డు నిర్మాణం చేపట్టారు. తమకు పరిహారం చెల్లించాలంటూ వారు సాగుచేస్తున్న స్థలంలో టెంట్ వేసి ఆందోళన చేపట్టారు. అధికారులతో చర్చించి తగిన న్యాయం చేస్తానని అచ్యుతాపురం సీఐ బుచ్చిరాజు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించుకున్నారు. ఈలోగా గుట్టు చప్పుడు కాకుండా వీరు సాగుచేసిన భూమి నుంచి భారీ స్థాయిలో గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నారు. ఈ విషయం తెలిసి రైతులు గత మంగళ, బుధవారాల్లో గ్రావెల్ తవ్వుతున్న వాహనాలను అడ్డుకున్నారు. తాము లేని సమయంలో తమ భూముల్లో గ్రావెల్ తవ్వుతుండడంతో కాపలాగా గురువారం నుంచి టెంట్ వేసుకొని అక్కడే వంటావార్పు చేసుకొంటున్నారు. తమ సమస్య పరిష్కారం అయ్యే వరకు ఇక్కడే రాత్రి పూట కూడా తమ భూములకు కాపలా ఉంటామని వీరు తెలిపారు.

ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

జిల్లాలో మొత్తం 14,592 మంది ఓటు హక్కు వినియోగం

అనకాపల్లి, మే 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ గురువారం ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలో మొత్తం 16 వేల పైచిలుకు పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఉండగా, ఈ నెల 6వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పోలింగ్ నిర్వహించారు. ఫెసిలిటేషన్ సెంటర్లలో 14,592 ఓట్లు నమోదయ్యాయి. ఈనెల 8వ తేదీ వరకు జిల్లాలో 14,162 పోస్టల్ బ్యాలెట్‌లు నమోదు కాగా ఎన్‌సీసీ, పోలీస్ శాఖల్లో ఉద్యోగులకు గురువారం కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు అవకాశం కల్పించారు. ఆయా ఫెసిలిటేషన్ సెంటర్లలో చివరి రోజు 430 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. దీంతో జిల్లాలో మొత్తం 14,592 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వినియోగించుకున్నారు.

అనకాపల్లిలో..

అనకాపల్లి టౌన్: స్థానిక గవరపాలెం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో నాలుగు రోజులుగా జరిగిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ గురువారం సాయంత్రంతో ముగిసింది. గురువారం కేవలం 18 మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారని అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధుసూదనరావు తెలిపారు. పోలీసులు 15 మంది, ఎన్‌సీసీ వలంటీర్లు ముగ్గురు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. ఈ కేంద్రంలో అనకాపల్లి నియోజకవర్గంతో పాటు ఇతర జిల్లాలకు చెందిన ఓటర్లు మొత్తం 3,984కి 3,368 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు పట్టణ సీఐ జి. శంకరరావు ఆధ్వర్యంలో ఎస్‌ఐ వెంకటరమణ, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. పోలీస్ బందోబస్తు మధ్య బ్యాలెట్ బాక్సులను గుండాల జంక్షన్ వద్ద గల ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి అధికారులు తరలించారు.

చోడవరంలో..

చోడవరం: నియోజకవర్గంలో నాలుగు రోజులు నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాల్గవ రోజు కూడా పోలింగ్‌కు అవకాశం కల్పించడంతో మూడు రోజుల్లో ఓటు వేయలేని ఉద్యోగులు గురువారం తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. చోడవరం పోలింగ్ కేంద్రంలో తొలిరోజు 923, రెండవ రోజు మంగళవారం 1186 ఓట్లు పోలయ్యాయి. మూడవ రోజు 458 మంది ఓటు వేయగా, చివరి రోజు గురువారం 49 మంది ఓటు వేశారు.

మాడుగులలో..

మాడుగుల: స్థానిక ఆర్‌సీఎం పాఠశాల పోలింగ్ కేంద్రంలో గురువారం 56 ఓట్లు పోలయ్యాయని డిప్యూటీ తహసీల్దార్ రాజా తెలిపారు. మొత్తం 2,465 ఓట్లకు గాను తొలి రోజు 735, రెండవ రోజు 1,120, మూడవ రోజు 350, నాల్గవ రోజు 56 ఓట్లు.. మొత్తం 2,261 ఓట్లు పోలయ్యాయన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆర్వో జీవీ సత్యవాణి, పోలింగ్ నోడల్ అధికారిణి ఈశ్వరమ్మ, తహసీల్దార్ టి సత్యన్నారారాయణ పర్యావేక్షించారు.

ఎలమంచిలిలో..

ఎలమంచిలి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం 25 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేశారు. దీంతో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు మొత్తం 2,141 పోలయ్యాయి.

పాయకరావుపేట సెగ్మెంట్‌లో..

నక్కపల్లి: పాయకరావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గురువారంతో ముగిసింది. ఈ నియోజకవర్గం పరిధిలో 2,413 మంది ఓటర్లుండగా, 2159 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 89.5 శాతం ఓటింగ్ పోలైందని ఆర్వో కె.గీతాంజలి చెప్పారు. 254 మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోలేకపోయారు.

నర్సీపట్నంలో..

నర్సీపట్నం: ఈ నెల 6 నుంచి 9 తేదీ వరకు మూడు కేటగిరీలుగా జరిగిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో 2,363 మందికి గాను 2,218 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆర్టీసీ ఉద్యోగులు 282 మందికి 271 మంది ఓట్లు వేశారు. ఇతర జిల్లాల నుంచి వచ్చి ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు 537 మందికి 395 మంది ఓట్లు వేశారు.



చోడవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పోలింగ్ బూత్‌లో పోస్టల్ ఓటింగ్‌లో పాల్గొనేందుకు వచ్చిన ఉద్యోగులు



ఈ సంచికతో పాటు 32 పేజీల అప్పన్న చందనోత్సవం ప్రత్యేక అనుబంధం అందుకోండి.
- ఎడిటర్

ఎన్నికల్లో సెక్టార్ అధికారుల పాత్ర కీలకం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

అనకాపల్లి కలెక్టరేట్, మే 9: ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి తెలిపారు. శంకరంలోని కలెక్టరేట్ సమావేశమందిరంలో గురువారం ఎస్పీ కేవీ మురళీకృష్ణతో కలిసి జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి సెక్టార్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి పట్టన్‌శెట్టి మాట్లాడుతూ సెక్టార్ అధికారులకు మినిస్టీరియల్ అధికారాలు ఉంటాయన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి ఈవీఎంలు, పోలింగ్ సామగ్రి, పోలింగ్ సిబ్బందిని తీసుకువెళ్లడం మొదలు పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగించుకుని తిరిగి వారిని రిసెప్షన్ కేంద్రాలకు సురక్షితంగా తీసుకువచ్చే వరకు సెక్టార్ అధికారులు బాధ్యత వహించాలన్నారు. ఎస్పీ కేవీ మురళీకృష్ణ మాట్లాడుతూ సెక్టార్ అధికారులకు పోలీస్ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని. భయభ్రాంతులకు గురికాకుండా ధైర్యంగా ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సార్వత్రిక ఎన్నికల పరిశీలకుడు దల్జీత్‌సింగ్, పోలీస్ పరిశీలకుడు రాకేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల ఏర్పాట్లపై ఆరా

నక్కపల్లి, మే 9: పాయకరావుపేట అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి ఎన్నికల ఏర్పాట్లను రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు రాకేశ్‌కుమార్ పరిశీలించారు. గురువారం నక్కపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల ఏర్పాట్ల గురించి ఆయన ఆరా తీశారు. ముందుగా నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి కె.గీతాంజలి, ఏఆర్వో శ్రీకాంత్‌తో సమావేశమయ్యారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలైన తీరు, 13న పోలింగ్‌కు సంబంధించి చేపట్టిన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు సూచనలు చేశారు.


నక్కపల్లిలో ఎన్నికల ఏర్పాట్లపై ఆరా తీస్తున్న పరిశీలకుడు రాకేశ్‌కుమార్

నేడు సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనం

▸ గవరపాలెం ఆలయంలో ఏర్పాట్లు పూర్తి



సింహాద్రి అప్పన్న

అనకాపల్లి టౌన్, మే 9: స్థానిక గవరపాలెం దిబ్బవీధిలోని వరహాలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. అధిక సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు మళ్ల రామచంద్రరావు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం వేకువజామున రెండు గంటలకు స్వామివారికి మేలుకొలుపు నిర్వహిస్తామని, రెండున్నర గంటలకు చందనం ఒలుపు కార్యక్రమం చేపడతామని రామచంద్రరావు తెలిపారు. వేకువజామున నాలుగు గంటల నుంచి భక్తులకు స్వామివారి నిజరూప దర్శనం కల్పిస్తామన్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు స్వామివారి నిజరూప దర్శనం భక్తులకు అందుబాటులో ఉంటుందన్నారు. ఐదు గంటలకు పంచామృతాభిషేకాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం 108 కలశాలతో సహస్ర కలశాభిషేకం నిర్వహించిన అనంతరం స్వామివారికి తొలి విడత చందనాన్ని సమర్పిస్తామని ఆయన తెలిపారు.

రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి గెలుపు అవసరం

▸ లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ



మాట్లాడుతున్న లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీట

తుమ్మపాల, మే 9: రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణం కోసం కూటమి అభ్యర్థుల గెలుపు అవసరమని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. గురువారం మాకవరంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయాలు గాడి తప్పిపోయాయన్నారు. సంక్షేమ పథకాల పేరుతో జగన్మోహన్‌రెడ్డి ప్రజలను తీవ్రంగా మోసగిస్తున్నారన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని పట్టించుకోకుండా పథకాలను ఎర చూపి మోసగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయిందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు లేక పెడదోవ పడుతున్నారన్నారు. ఈ దఫా ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఏర్పాటైతే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోయ్య భవాని, నాయకులు సూకరాజు, సకల గోవింద్, లోవరాజు, కొలసాని రమణ తదితరులు పాల్గొన్నారు.

భోగాపురంలో ఎన్నికల నియమావళి ఉల్లంఘన

▸ ప్రభుత్వ భవనంలో అమూల్ పాల సేకరణ కేంద్రం

▸ వైసీపీ పంచాయతీ కావడంతో పట్టించుకోని అధికారులు



శిలాపలకం కనబడుతున్న దృశ్యం.. పక్కనే పాల కేంద్రం నిర్వహణ

అచ్యుతాపురం, మే 9: భోగాపురంలో ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరుగుతోంది. గ్రామం మధ్యలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన సామాజిక భవనం ఉంది. ఈ భవనానికి రెండు గదులు ఉన్నాయి. ఈ భవనం ప్రారంభ సమయంలో వేసిన శిలాపలకంపై సీఎం జగన్‌తోపాటు ఎమ్మెల్యే కన్నబాబు రాజు చిత్రాలున్నాయి. ఎన్నికల కోడ్ ప్రకటించిన వెంటనే ఈ శిలాపలకానికి ఒక కాగితం అధికారులు అందించారు. అది ఊడిపోయినా అధికారులు పట్టించుకోవడం లేదు. వైసీపీకి చెందిన జడ్‌పీటీసీ సభ్యుడు ఈగ్రామానికి చెందినవారే.. ఆయన కుటుంబ సభ్యులే సర్పంచ్. దీంతో అధికారులు ఈ గ్రామం వైపు కన్నెత్తయినా చూడడం లేదు. ఈ సామాజిక భవనంలో ఒక ఒక గదిలో ప్రైవేటుకి చెందిన అమూల్ పాల సేకరణ కేంద్రాన్ని నడుపుతున్నారు. అయినా అధికారులు ఏ విషయం కూడా పట్టించుకోవడం లేదు. ప్రతి రోజు ఇక్కడికి గ్రామంలో గల రైతులంగా పాలు పోయడానికి రెండు పూటలా వస్తుంటారు. అయినా పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం విశేషం.

ఆర్‌బీకేల్లో అపరాల విత్తనాలు కరువు

▸ వర్షాలు కురుస్తున్నందున

అందుబాటులో ఉంచాలని రైతుల వేడుకోలు

రావికమతం, మే 9 : ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున సాగుకు అవసరమైన పెసర, మినుము , జనుము విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి అనంతరం దమ్ములకు ముందు రైతులు పెసర, మినుము, జనుము విత్తనాలను విత్తుతుంటారు. ఈ పంటల అనంతరం దమ్ములు చేసి, వరినాట్లు వేస్తారు. ఇందుకుగాను ఏటా రైతు భరోసా కేంద్రాల ద్వారా వ్యవసాయ శాఖ రైతులకు అవసరమైన ఈ అపరాల విత్తనాలను మార్చి, ఏప్రిల్‌లోనే రాయితీపై సరఫరా చేస్తుండేది. కానీ ఈ ఏడాది అపరాలు సరఫరాలేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. కురుస్తున్న వర్షాలకు సకాలంలో విత్తుకోవడా నికి విత్తనాలు లేకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు ఈ సమస్యపై తక్షణమే స్పందించాల్సిందిగా అంతా కోరుతున్నారు. ఈ సమస్యను మండల వ్యవసాయాధికారిణి డి.రూప వద్ద ప్రస్తావించగా, ఈ ఏడాది పది క్వింటాళ్ల మినుములు, పెసలు విత్తనాలకు, ఐదు వందల కిలో జనుము విత్తనాలకు ప్రతిపాదనలు పంపామన్నారు.

13 నుంచి గోవాడ వెంకన్న ఆలయంలో తిరు కల్యాణోత్సవాలు

చోడవరం, మే 9 : గోవాడ షుగర్స్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 13నుంచి తిరు కల్యాణోత్సవాలు ప్రారంభం కానున్నట్టు షుగర్స్ ఫ్యాక్టరీ ఎండీ వి.సన్యాసినాయుడు తెలిపారు. ఇందుకు సంబంధించి గురువారం ఆలయంలో ముహూర్త రాటను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ఈ వేడుక ప్రారంభమై ఈనెల 24 వరకూ జరుగుతాయని వివరించారు. ఈ రాటోత్సవంలో షుగర్స్ ఫ్యాక్టరీ గుర్తింపు కార్మిక సంఘం నాయకులు కేవీవీఎస్ భాస్కరరావు, శ్రీనివాసరాజు తదితరులతో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

కలగా కేంద్రీయ విద్యాలయ తరగతుల ప్రారంభం

▸ ఇబ్బంది పడుతున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు

▸ తరగతుల ప్రారంభంపై సమాచారం లేదన్న డీఈవో

ఐదేళ్లుగా అందుబాటులోకి రాని వైనం



అచ్చియ్యపేటలో ఏర్పాటు చేసిన స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్ ఫొటో)

అనకాపల్లి టౌన్, మే 9: జిల్లా కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం తరగతుల ప్రారంభం కలగా మిగిలింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అప్పటి ఎంపీగా వ్యవహరించిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు అనకాపల్లికి కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేయించారు. ఇందుకోసం మండలంలోని సుందరయ్యపేట పంచాయతీ అచ్చియ్యపేటలో పది ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించారు. భవనాల నిర్మాణం పూర్తయ్యే వరకు ఉడ్‌పేట జీవీఎంసీ పాఠశాలలో తాత్కాలికంగా తరగతులు ప్రారంభించడానికి ఏర్పాట్లు కూడా చేశారు. ఈ లోగా రాష్ట్రంలో ప్రభుత్వం మారడం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే మాదిరిగా నిలిచిపోయింది. తరువాత వచ్చిన ఎంపీ డాక్టర్ బీవీ సత్యవతి కూడా కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుపై చర్యలు చేపట్టారు. అయినా ఐదేళ్ల గడిచినా విద్యార్థులకు అందుబాటులోకి రాలేదు. ప్రతి ఏటా కేంద్రీయ విద్యాలయంలో తరగతులు ప్రారంభమవుతాయని ఆశించినప్పటికీ నేటికి అందుబాటులోకి రాలేదు. అయితే ఈ ఏడాది అయినా సరే తరగతులు ప్రారంభమవుతాయని ఆశించినా ప్రయోజనం లేకపోయింది. గతంలో స్టీల్‌ప్లాంట్ కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఉడ్‌పేటలో ఏర్పాటు చేసిన తాత్కాలిక తరగతి గదులు, అచ్చియ్యపేటలో కేటాయించిన స్థలాన్ని కూడా పరిశీలించిన సందర్భాలున్నాయి. ఉడ్‌పేటలో తరగతి గదులకు కూడా ఫర్నీచర్ ఏర్పాటు చేశారు. అయినా ఏటా తరగతులు ప్రారంభమవుతాయని చెబుతున్నారే తప్ప అందుబాటులోకి రాకపోవడం విశేషం. ఈ కేంద్రీయ విద్యాలయం ప్రారంభమైతే ఒకటి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థులకు అందుబాటులోకి వస్తుంది. ఏటా తరగతులు కూడా పెరుగుతాయని అంటున్నారు.కేంద్రీయ విద్యాలయంలో ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల పిల్లలకు, మాజీ సైనికుల పిల్లలకు ప్రవేశాలు ఉంటాయి. తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్య ఈ కేంద్రీయ విద్యాలయంలో అందుబాటులోకి వస్తుంది. సీబీఎస్ఈ సిలబస్‌ను ఉపాధ్యాయులు ఈ కేంద్రం ద్వారా అందిస్తుంటారు. కేవలం అడ్మిషన్ ఫీజు రూ. 25 కాగా మూడు నెలలకు సుమారు నాలుగువేల రూపాయల వరకు ఫీజు ఉంటుందని తెలుస్తోంది. కేటగిరిల వారీగా అడ్మిషన్లు తీసుకుంటారని తెలుస్తోంది. ఒక తరగతిలో 40 మంది విద్యార్థులు ఉంటే వారిలో పది మంది విద్యార్థులను టీపీఎల్ కేటగిరిలో తీసుకుంటారని కేంద్రీయ విద్యాలయ వర్గాలు తెలిపాయి. అయితే దేశవ్యాప్తంగా కేంద్రీయ విద్యాలయాల్లో అడ్మిషన్లు ప్రారంభమై పూర్తయ్యాయి. అయితే ఈ ఏడాది కూడా అనకాపల్లి కేంద్రీయ విద్యాలయంలో తరగతులు ప్రారంభమవుతాయని భావించినా అడ్మిషన్లు జరగకపోవడంతో ఈ ప్రాంత వాసులకు నిరాశే మిగిలింది. అనకాపల్లి పరిసరాల్లో కేంద్ర రంగ ప్రభుత్వ రంగ సంస్థలు అయిన రైల్వే, టెలికాం, తపాలా వంటి శాఖలు, మాజీ సైనిక ఉద్యోగులు అధికంగా ఉన్నారు. అనకాపల్లికి సమీపంలోని ఎన్టీపీసీలో సీఐఎస్ఎఫ్ విభాగం పిల్లలకు కూడా ఎంతో అందుబాటులో ఉండేది. ఈ విషయమై జిల్లా విద్యాశాఖాధికారిణి వెంకటలక్ష్మమ్మను వివరణ కోరగా.. కేంద్రీయ విద్యాలయ తరగతుల ప్రారంభ విషయమై ముందుగా జిల్లా కలెక్టర్‌కు సమాచారం వస్తుందన్నారు. అక్కడి నుంచి మాకు వస్తుందన్నారు. అయితే ఇప్పటి వరకు ఎటువంటి సమాచారం లేదన్నారు.



ఉడ్‌పేటలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయ తరగతి గదులు

ఎన్నికల నిర్వహణ సజావుగా నిర్వహించాలి

▸ కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, ఎస్పీ కేవీ మురళీకృష్ణ



ఎన్నికల నిర్వహణపై సూచనలిస్తున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

నక్కపల్లి, మే 9: పాయకరావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఎన్నికల నిర్వహణ సజావుగా సాగాలని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినా, ఎన్నికల నిర్వహణకు ఆటంకం కల్గించినా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, ఎస్పీ కేవీ మురళీకృష్ణ సూచించారు. గురువారం నక్కపల్లిలో పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల ప్రక్రియకు సంబంధించి అధికారులు, పోలీస్ సిబ్బందితో స్థానిక కల్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తుకు నియమితులైన సిబ్బంది ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. సమావేశంలో ఆర్వో కె.గీతాంజలి, ఏఆర్వోలు, డీఎస్పీ మోహన్, సీఐలు విజయ్‌కుమార్, అప్పన్న, అప్పలరాజు పాల్గొన్నారు.

దళితులకు అన్యాయం చేసిన వైసీపీని ఓడించండి

▸ రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షుడు పాల్తేటి పెంటారావు



సమావేశంలో మాట్లాడుతున్న పాల్తేటి పెంటారావు

కొత్తూరు(అనకాపల్లి), మే 9 : వైసీపీ ప్రభుత్వ హయాంలో దళితులకు తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు పాల్తేటి పెంటారావు ఆరోపించారు. గురువారం అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో దళిత, ప్రజా సంఘాల నేతలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఒక్క చాన్స్ అని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి మాటలు నమ్మి రాష్ట్రంలోని దళితులు మోసపోయారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నిజాయితీగా ఉన్న డాక్టర్ సుధాకర్‌ని అమానుషంగా పొట్టపెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 28 పథకాలు రద్దు చేసి దళిత యువత పొట్ట కొట్టారన్నారు. అటువంటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి పదవిలో కొనసాగే అర్హత లేదని పెంటారావు మండిపడ్డారు. రాష్ట్రంలో దళిత ఎమ్మెల్యేలకు కూడా గౌరవం లేదన్నారు. దళిత బిడ్డలకు కనీస ఉపాధి లేదని పరిస్థితి నెలకొందని వాపోయారు. రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని బీజేపీ, తెలుగుదేశం, జనసేన కూటమికి మద్దతు పలికామని చెప్పారు. అనకాపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ గెలుపు ఉత్తరాంధ్ర అభివృద్ధికి చాలా అవసరమన్నారు. సమావేశంలో దళితసేన నాయకులు నక్కెళ్ళ నాగమణి, వసంతం అప్పారావు, పావాడ కామరాజు, జనసేన నాయకులు ఎం.ఈశ్వరరావు, టీడీపీ నాయకులు మేడిద భాస్కరరావు పాల్గొన్నారు.





విశాఖ నగరంలోని సీతంపేటలో నిర్వహించిన సభలో ప్రసంగిస్తున్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు

కూటమి అభ్యర్థుల విజయం తథ్యం


▸ ఎంపీగా ఎన్నికైతే పారిశ్రామికంగా ఈ ప్రాంతం అభివృద్ధి

▸ నాతవరం ప్రచార సభలో సీఎం రమేశ్ వెల్లడి

▸ చెరకు ఫ్యాక్టరీలను తెరిపించేందుకు కృషిచేస్తాం : అయ్యన్న

నాతవరం, మే 9 : ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకే పట్టం కట్టాలని ప్రజలు ఎప్పుడో నిర్ణయం తీసుకున్నారని కూటమి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నాతవరంలో గురువారం ఏర్పాటైన భారీ బహిరంగ సభలో మాట్లాడారు. ప్రధాని మోదీ ప్రతినిధిగా తాను వచ్చానని, ఎంపీగా ఎన్నికైతే ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి, నర్సీపట్నం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ల్యాండ్ టైటిల్ యాక్టు తీసుకువచ్చి రైతుల భూములను తాకట్టు పెట్టడానికి జగన్‌మోహన్‌రెడ్డి చూస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాల్సిందిగా పిలుపునిచ్చారు. సీఎం రమేష్ సహకారంతో జిల్లాలో మూతపడ్డ చెరకు ఫ్యాక్టరీలను తెరిపించేందుకు కృషి చేస్తానన్నారు. బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ భువనేశ్వర్ కలికి, సినీ నటుడు, జనసేన నాయకుడు పృథ్వీరాజ్, మాజీ ఎమ్మెల్యే బోళం ముత్యాల పాప, ఎన్ఆర్ఐ శెట్టి సతీష్, కూటమి నాయకులు నందిపల్లి వెంకటరమణ, కరక సత్యనారాయణ, లాలం అచ్చిరాజు, పారుపల్లి కొండబాబు ఎన్.విజయ్‌కుమార్, రాజాన వీరసూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాతవరానికి చెందిన వైసీపీ నాయకులు, వలంటీర్లు టీడీపీలో చేరారు.

మాకవరపాలెం : రాష్ట్రంలో అరాచక పాలనకు ముగింపు పలికే ముహూర్తం ఆసన్నమైందని టీడీపీ నర్సీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి అయ్యన్నపాత్రుడు అన్నారు. మాకవరపాలెంలో గురువారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. మద్యపాన నిషేధం అని జగన్ ప్రజలను మోసం చేశారన్నారు. ఇసుక, మట్టి దోపిడీ ఎక్కువైందన్నారు. ప్రజల కష్టాలు తీరేందుకు ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. మాజీ ఎంపీపీ రుత్తల చిన్నయ్యమ్మ, మాజీ జడ్పీటీసీ రుత్తల శేషుకుమార్, టీడీపీ నాయకుల ఆర్వై పాత్రుడు, అల్లంపల్లి రమణ, ఇట్టం శెట్టి సూరిబాబు, సర్పంచ్ అల్లంపల్లి శిరీషా, ఉప సర్పంచ్ లాలం రాము పాల్గొన్నారు.



నాతవరంలో సీఎం రమేశ్, అయ్యన్నపాత్రుడులను సత్కరిస్తున్న అభిమానులు

క్రైం... crime news

పాత కక్షల కారణంగా కర్రతో ముగ్గురిపై దాడి

నర్సీపట్నం అర్బన్, మే 9: పాత కక్షల కారణంగా ముగ్గురిపై కర్రతో దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు నర్సీపట్నం రూరల్ ఎస్ఐ భీమరాజు తెలిపారు. ఇం దుకు సంబంధించి ఆయన కథనం ప్రకారం వివరాలివి. మండలంలోని చెట్టుపల్లి గ్రామానికి చెందిన కరణం రాజులమ్మ వద్ద అదే గ్రామానికి చెందిన కరణం రాజబాబు జీడితోటను లీజుకు తీసుకున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం అతడు తోటలో జీడిపిక్కలు ఏరుతుండగా, అదే గ్రామానికి చెందిన కలిమి పరశురాం పాతకక్షల కారణంగా రాజుబాబుతో పాటు మరో ఇద్దరిపై కర్రతో దాడి చేసినట్టు ఫిర్యాదు అందిందని ఎస్ఐ చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి



విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన పాడి ఆవు

అచ్యుతాపురం రూరల్ మే 9: మండలంలోని తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన కర్రి జగన్నాథరావుకు చెందిన ఆవును గురువారం పంట పొలంలో మేత కోసం వదిలాడు. అయితే పొలంలో విద్యుత్ స్తంభం విరిగి పడి వైర్లు నేల మీద ఉండడంతో పాడి ఆవు కాలుకు తగిలాయి. దీంతో విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందింది. లక్ష రూపాయల ఖరీదు చేసే పాడి ఆవు విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా మృతి చెందిందని, అధికారులు రైతుకు నష్టపరిహారం ఇప్పించాలని రైతు నాయకులు కోరుతున్నారు.

43 మద్యం సీసాలు స్వాధీనం



తానాం, తవ్వవానిపాలెంలో పట్టుబడ్డ అక్రమ మద్యం

పరవాడ, మే 9 : నాయుడుపాలెం గ్రామానికి చెందిన కోరంగి పైడిరాజు గురువారం రాత్రి స్థానిక ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి 20 క్వార్టర్ మద్యం బాటిళ్లను కొనుగోలు చేసి తీసుకువెళుతుండగా పట్టుకున్నట్టు ఎస్ఐ మల్లేశ్వరరావు తెలిపారు. అతని వద్ద గల బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే పెదతాడి గ్రామానికి చెందిన జుత్తిక నాగేశ్వరరావు పరవాడ ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి 15 క్వార్టర్ మద్యం బాటిళ్లను కొనుగోలు చేసి తీసుకు వెళుతుండగా పట్టుకున్నామని ఆయన చెప్పారు. వద్ద గల బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. తానాం గ్రామానికి చెందిన దుంగల నాయుడు ప్రభుత్వ మద్యం దుకాణం నుంచి ఎనిమిది మద్యం బాటిళ్లను కొనుగోలు చేసి తీసుకువెళుతుండగా పట్టుకున్నామని ఎస్ఐ మల్లేశ్వరరావు తెలిపారు. అతని వద్ద మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

24 మద్యం బాటిళ్లు స్వాధీనం

సబ్బవరం, మే 9: సబ్బవరం సెబ్ పరిధిలోని పరవాడ మండల తానాం, సబ్బవరం మండలం తవ్వ వానిపాలెంల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసి, వారి వద్ద నుంచి 24 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు సెబ్ సీఐ పీడీ ప్రసాద్ తెలిపారు. అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సూపరింటెండెంట్ పాపారావు ఆధ్వర్యంలో గురువారం దాడులు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో తానాంకు చెందిన పాలిక భవానీ వద్ద 16 క్వార్టర్ మద్యం బాటిళ్ళ, తవ్వవానిపాలెంలో రాయవరపు రాము వద్ద నుంచి 8 మద్యం కార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. అరెస్టు చేసిన ఇద్దరిని కోర్టుకు తరలించామని తెలిపారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది ఉన్నారు.

నాలుగు లీటర్ల సారా స్వాధీనం

పరవాడ, మే 9 : ఒడిశా రాష్ట్రానికి చెందిన జలమణి కౌసల్య కొంతకాలంగా తానాంలో గుట్టు చప్పుడు కాకుండా నాటు సారా అమ్మకాలు సాగిస్తున్నది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ మల్లేశ్వరరావు గురువారం తన సిబ్బందితో కలిసి సారా అమ్మకాలు సాగిస్తున్న ప్రదేశానికి చేరుకున్నారు. ఆ సమయంలో ఆమె వద్ద ఉన్న నాలుగు లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితురాలిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మల్లేశ్వరరావు తెలిపారు.

డీహెచ్‌టీడీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

పాయకరావుపేట, మే 9: దేశంలో ప్రముఖ విద్యా సంస్థ ఇండియన్ ఇనిస్టూట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ(ఐఐహెచ్) కళాశాలలో డిప్లొమా ఇన్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ డిజైనింగ్ కోర్సులో ప్రవేశానికి ఆసక్తి గల అభ్యర్థులను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా చేనేత,జౌళి అధికారి ఆర్‌వీ.మురళీకృష్ణ తెలిపారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలో ఉన్న ఐఐహెచ్ కళాశాలలో ఈ ఏడాది లేటరల్ ఎంట్రీ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ రెండు, మూడు సంవత్సరాల డిప్లొమా కోర్సులలో చేరేందుకు పదవ తరగతి పాసై ఉండాలన్నారు. 23 సంవత్సరాలలోపు వయస్సు ఉండి, ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 1వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇతర వివరాలకు సెల్ నం.93999 36872, 98661 69908, 90102 43054లతో సంప్రదించాలని ఆయన తెలిపారు.

వేసవి రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, మే 9: వేసవి రద్దీని దృష్టిలో పెట్టుకుని విశాఖ, చెన్నై ఎగ్మోర్ మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను ప్రవేశపెడుతున్నట్టు సీనియర్ డీసీఎం కే సందీప్ తెలిపారు. 08577 నంబరు గల రైలు ఈనెల 13 నుంచి జూన్ 24 వరకు ప్రతి సోమవారం సాయంత్రం 5.35 గంటలకు విశాఖలో బయలుదేరి మంగళవారం ఉదయం 8.45కు చెన్నై ఎగ్మోర్ చేరుతుంది. తిరిగి ఈనెల 14 నుంచి జూన్ 25 వరకు ప్రతి మంగళవారం ఉదయం 10.30 గంటలకు చెన్నై ఎగ్మోర్‌లో బయలుదేరి బుధవారం ఉదయం తెల్లవారు 1.00 గంటలకు (మంగళవారం అర్ధరాత్రి) విశాఖ చేరుతుంది.

భువనేశ్వర్, పూణే, ముంబాయి మధ్య ఒక ట్రిప్పు ప్రత్యేక రైళ్లు

విశాఖ మీదుగా భువనేశ్వర్- పూణే, వయాదువ్వాడ మీదుగా భువనేశ్వర్-ముంబాయి మధ్య ఒక ట్రిప్పు (రానుపోను) ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్టు సీనియర్ డీసీఎం సందీప్ తెలిపారు.

పూణే-భువనేశ్వర్-పూణే వయా విశాఖ

01047 నంబరు గల రైలు ఈనెల 11న (శనివారం) ఉదయం 11.30 గంటలకు పూణేలో బయలుదేరి మర్నాడు ఉదయం 9.50 గంటలకు విశాఖ, ఆదివారం సాయంత్రం 4.45 గంటలకు భువనేశ్వర్ చేరుతుంది. తిరిగి ఈనెల 12న (ఆదివారం) రాత్రి 9.25 గంటలకు భువనేశ్వర్‌లో బయలుదేరి సోమవారం ఉదయం తెల్లవారుజాము 3.50 గంటలకు విశాఖ, మంగళవారం ఉదయం 5.30 గంటలకు పూణే చేరుతుంది.

ముంబాయి-భువనేశ్వర్-ముంబాయి వయా దువ్వాడ

01049 నంబరు గల రైలు ఈనెల 11న (శనివారం) ఉదయం 11.05 గంటలకు ముంబాయిలో బయలుదేరి ఆదివారం సాయంత్రం 5.45 గంటలకు దువ్వాడ, సోమవారం తెల్లవారుజాము 1.45 గంటలకు భువనేశ్వర్ చేరుతుంది. తిరిగి ఈనెల 13న (సోమవారం) రాత్రి 11.00 గంటలకు భువనేశ్వర్‌లో బయలుదేరి మంగళవారం ఉదయం 6.45 గంటలకు దువ్వాడ, బుధవారం మధ్యాహ్నం 12.15 గంటలకు ముంబాయి చేరుతుంది.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	133.00
లైవ్ ధర	153.00
విత్ స్కిన్	276.00
స్కిన్ లెస్	286.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	540
విజయనగరం	544
శ్రీకాకుళం	544

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

రానున్న సార్వత్రిక ఎన్నికలను రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. విజయమే లక్ష్యంగా వ్యూహ, ప్రతివ్యూహాలను రచిస్తున్నాయి. అధికారంలోకి రావడానికి సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. ఇటు కూటమి, అటు అధికార వైసీపీ...మేనిఫెస్టోలను విడుదల చేశాయి. ఆయా పార్టీలకు చెందిన శ్రేణులు మేనిఫెస్టోలను ప్రజల్లోకి తీసుకువెళుతున్నాయి. ఈ రెండు మేనిఫెస్టోలపైనా పెద్దఎత్తున ప్రజల్లో చర్చ జరుగుతోంది. రెండు మేనిఫెస్టోలను పోల్చి చూస్తున్న ప్రజలు టీడీపీ, జనసేన, బీజేపీ విడుదల చేసిన మేనిఫెస్టో పట్ల ఆకర్షితులవుతున్నారు. అన్ని వర్గాలకు మేలు చేకూర్చేదిగా కూటమి మేనిఫెస్టో ఉందన్న భావనను అధికశాతం మంది వ్యక్తపరుస్తున్నారు. ప్రస్తుతం వైసీపీ అమలు చేస్తున్న పథకాలకు మించి లబ్ధి చేకూర్చేలా ఉండడంతో ప్రజలు తెలుగుదేశం, జనసేన మేనిఫెస్టో వైపు ఆకర్షితులవుతున్నారు. అన్ని వర్గాలకు మేలు చేకూర్చేలా మేనిఫెస్టో ఉండడం కూడా కూటమి పార్టీలకు చెందిన అభ్యర్థులకు కలిసి వస్తోంది. మేనిఫెస్టోకు ప్రజల నుంచి ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన వస్తుండడంతో అభ్యర్థులతోపాటు నాయకులు కూడా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

మహిళల్లో సానుకూలత..



కూటమి మేనిఫెస్టోలో పలు అంశాలు మహిళలకు భారీగా లబ్ధిని చేకూర్చేలా ఉన్నాయి. దీంతో మహిళలంతా కూటమి వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పన ఇస్తామన్న హామీ కీలకంగా మారింది. పెరిగిన నిత్యావసర సరకుల ధరలు, ఇతర ఖర్చులతో ఇల్లు గడవడం కూడా కష్టంగా మారుతోందని, ఈ తరుణంలో నెలకు రూ.1500 ఆర్థిక సాయాన్ని చెల్లించడం ఆర్థిక భరోసాను కల్పించినట్టు అవుతుందన్న రామ్‌నగర్‌కు చెందిన శ్రీలక్ష్మి పేర్కొన్నారు. ఇంటింటికీ ప్రచారానికి వెళ్లినప్పుడు మహిళలంతా ఈ స్కీమ్ గురించే చెబుతున్నారని కూటమికి చెందిన ముఖ్య నేత ఒకరు చెప్పారు. అదేవిధంగా ఉచిత బస్సు ప్రయాణం పట్ల మహిళల్లో హర్షం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా కాలేజీలకు, ఉద్యోగాలకు వెళ్లేవారు ఈ పథకం పట్ల సానుకూలతను వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం వల్ల ప్రతినెలా కనీసం వేయి నుంచి రెండు వేల రూపాయల వరకు ఆదా అవుతాయని, ఇది ఆర్థికంగా తమకు లబ్ధిని చేకూరుస్తుందని మహిళలు చెబుతున్నారు. అదేవిధంగా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకంతో కనీసం నాలుగు వేల రూపాయల అదనపు భారం తగ్గుతుందన్న భావనను వ్యక్తం చేస్తున్నారు.

పెన్షనర్స్‌లో ఆనందం..



కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్‌ను నాలుగు వేల రూపాయలకు పెంచుతామని, అది కూడా ఏప్రిల్ నెల నుంచే చెల్లిస్తామని ఇచ్చిన హామీపై పెన్షనర్స్‌లో ఆనందం వ్యక్తంఅవుతోంది. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం రూ.3 వేలు పెన్షన్ ఇస్తోంది. టీడీపీ హయాంలో రెండు వేల రూపాయలు ఇవ్వగా దానిని మూడు వేలు చేయడానికి అధికార పార్టీకి ఐదేళ్లు పట్టింది. కానీ, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు వేల రూపాయలు ఇస్తామని చెప్పడం పట్ల పెన్షనర్స్‌లో ఆనందం వ్యక్తమవుతోంది. అలాగే దివ్యాంగులకు రూ.ఆరు వేలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి రూ.పది వేలు చొప్పున పెన్షన్ అందించాలన్న నిర్ణయం పట్ల సానుకూలత వ్యక్తమవుతోంది.

నెలకు ఒక్కో మహిళకు రూ.4 వేలు లబ్ధి



టీడీపీ, బీజేపీ, జనసేన ప్రకటించిన మేనిఫెస్టో అన్ని వర్గాలకు అండగా ఉండేలా ఉంది. ముఖ్యంగా మహిళలకు ఆర్థిక భరోసాను కల్పించే పథకాలు ఎన్నో ఉన్నాయి. ప్రతినెలా రూ.1500 ఆర్థిక సాయం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా నెలకు కనీసం ఒక్కో మహిళకు రూ.4 వేల వరకు ఆర్థిక ప్రయోజనం దక్కేలా ఈ పథకాలు ఉన్నాయి. చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్న ఎన్నో కుటుంబాల్లో కూటమి మేనిఫెస్టో ఆశలను చిగురింపజేస్తోంది. ఆర్థిక ఇబ్బందులకు ఈ పథకాలతో చెక్ పడుతుంది. అన్ని వర్గాల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని కూటమి ఈ మేనిఫెస్టో రూపొందించినట్టు ఉంది.

- బి.వేలంగణి, గృహిణి, ఐటీఐ జంక్షన్

మహిళలకు సాంత్వన



పెరిగిన నిత్యావసర సరకుల ధరలు, విద్యుత్/ఆర్టీసీ చార్జీల పెంపుతో ఆర్థికంగా కుటుంబాలు అల్లకల్లోలం అవుతున్నాయి. ప్రతి కుటుంబంపై గడిచిన కొన్నాళ్లుగా భారం పెరిగింది. ఇదంతా మహిళలను తీవ్రమైన ఒత్తిడికి గురిచేస్తోంది. కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోతో మహిళలకు సాంత్వన లభించనుంది. మహిళలకు నెలకు రూ.1500 సాయం వారి నెలవారీ ఖర్చులకు ఉపయోగపడుతుంది.

- ఎస్.మంగ, గృహిణి, మురళీనగర్, విశాఖపట్నం

కూటమికి కలిసొస్తున్న మేనిఫెస్టో



సూపర్ సిక్స్, ఇతర పథకాలపై ఓటర్లలో సానుకూల స్పందన

డీఎస్సీపై తొలి సంతకం చేస్తామనడం సంతోషం



అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీపై సంతకం చేస్తామని చెప్పడం ఆనందంగా ఉంది. వేలాది మంది నిరుద్యోగులు డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారు. ప్రైవేటు రంగంలో కూడా 20 లక్షల ఉద్యోగాలను కల్పించడం ద్వారా నిరుద్యోగాన్ని పూర్తిగా తగ్గించేందుకు అవకాశం ఉంది. ఉద్యోగాల కోసం ప్రిపరేషన్‌లో ఉండే నిరుద్యోగులకు ప్రతినెలా కనీసం రూ.5 వేలు వరకు ఖర్చు అవుతోంది. చదువుతున్నామన్న ఉద్దేశంతో ఇంట్లో వాళ్లు అప్పులు చేసి మరీ ఇస్తున్నారు. ఇప్పుడు నిరుద్యోగ భృతిని ప్రభుత్వం ఇవ్వడం వల్ల ఆర్థికంగా కుటుంబంపై ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఒకరకంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు సానుకూల వాతావరణంలో చదువుకునేందుకు అవకాశాన్ని కల్పిస్తుంది.

- ఎం.సాయికుమార్, నిరుద్యోగి, విశాఖపట్నం

నిరుద్యోగుల్లో హర్షం



అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేస్తామని చంద్రబాబునాయుడు చెప్పడంపై నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాలు సాధించేంత వరకు నిరుద్యోగులకు రూ.3 వేలు చొప్పున భృతి చెల్లిస్తామన్న హామీ కూడా యువతను ఆకట్టుకుంటోంది. ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన నైపుణ్యాలు సాధించేలా చేయడంతోపాటు ఏడాదికి నాలుగు లక్షల చొప్పున మొత్తం 20 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించడంపై నిరుద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ హామీలతో దాదాపు 80 శాతం మంది యువత కూటమి వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రచారానికి వెళ్లిన సమయంలో యువత నుంచి సానుకూల లభించడం కనిపిస్తోందని కూటమి నేతలు చెబుతున్నారు.

అభివృద్ధి.. సంక్షేమం

చంద్రబాబునాయుడు ఒక్క సంక్షేమానికే కాకుండా...రాష్ట్ర అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇస్తారన్న నమ్మకం సర్వత్రా వ్యక్తమవుతోంది. గడిచిన ఐదేళ్లలో పెద్దగా పరిశ్రమలు రాలేదని, చంద్రబాబునాయుడు తనకున్న అనుభవాన్ని ఉపయోగించి పరిశ్రమలు ఏర్పాటు చేయించగలిగితే... పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్న భావన యువతలో వ్యక్తమవుతోంది. ఇది కూడా కూటమికి సానుకూలంగా కనిపిస్తోంది. ఏదిఏమైనా కూటమి మేనిఫెస్టో అభ్యర్థులకు బలంగా మారింది.

కూటమి మేనిఫెస్టోతో పేద వర్గాలకు మేలు



కూటమి పార్టీలు ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టో బాగుంది. కచ్చితంగా అమలు చేసినట్టయితే పేద వర్గాలకు మేలు జరుగుతుంది. పింఛన్ నెలకు రూ.నాలుగు వేలకు పెంచడం, ఇంట్లో ఉండే ఆడబిడ్డకు నెలకు రూ.1500 ప్రకటించడం, ముఖ్యంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామనడం వల్ల పేద వర్గాలకు ఆర్థిక భారం తగ్గుతుంది. అలాగే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం మంచి నిర్ణయం.

- మావూరి రవికుమార్, వెల్డర్, అనకాపల్లి

సకల జనులకు మేలు



కూటమి మేనిఫెస్టో సకల జనులకు మేలు చేస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాలను అక్కున చేర్చుకునేలా ఉంది. పెంచన్ పెంపు లక్షలాది మందికి భరోసా కల్పిస్తుంది. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారు. రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ప్రకటించారు. మేనిఫెస్టో అమలుతో ఆదాయ వనరులు పెరగడం ద్వారా సుస్థిరమైన అభివృద్ధి సాధ్యపడుతుంది.

- తుమ్మూరి సుబ్రమణ్యం, వడ్డాది, బుచ్చెయ్యపేట మండలం

పేద, మధ్య తరగతికి లబ్ధి



తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి రూ.15 వేలు ఇస్తామని ప్రకటించడం సంతోషించదగ్గ విషయం. అలాగే ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500, అన్నదాత పథకంలో రైతులకు ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సాయం వంటి పథకాలు ఎంతో ఉపయోగపడతాయి. సూపర్ సిక్స్ పథకాల ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు జరుగుతుంది.

- పోలుపర్తి పెద్దబాబు, బలిఘట్టం

- కూటమి, వైసీపీ మేనిఫెస్టోలను పోల్చి చూసుకుంటున్న జనం
- అధికార పార్టీ మేనిఫెస్టో కంటే కూటమి మేనిఫెస్టో బాగుందనే అభిప్రాయం
- మహిళలను ఆకర్షిస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, ప్రతినెలా రూ.1500 ఆర్థిక సాయం, మూడు ఉచిత సిలిండర్లు హామీలు
- డీఎస్సీ, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి హామీలపై నిరుద్యోగుల్లో హర్షం
- ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళుతున్న మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు
- ప్రతి ఇంటికీ సంక్షేమం, అంతకు మించిన అభివృద్ధి నినాదంతో ప్రజల్లోకి అభ్యర్థులు



ఉద్యోగ అవకాశాలు కల్పనకు పెద్దపీట



నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కూటమి మేనిఫెస్టోల్లో పేర్కొన్న అంశాలు బాగున్నాయి. పోటీ పరీక్షల్లో ఉన్న యువతకు నిరుద్యోగ భృతితో వారికి లభిస్తుంది. ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు చేయాలనుకునే వారికి కూడా పెద్ద పీట వేసినట్టు కనిపిస్తోంది. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేలా ప్రణాళికలు వేయడం హర్షణీయం. ఇది ఎంతో మంది నిరుద్యోగులకు మేలు చేకూరుస్తుంది. ముఖ్యంగా కుటుంబ పరిస్థితులు వల్ల ఉన్నత చదువులు చదవలేక ప్రైవేటు రంగాల్లో, పరిశ్రమల్లో చేరాలనుకునే యువతకు ఇది హామీ మేలు చేకూరుస్తుంది. అన్ని వర్గాలకు అండగా ఉండేలా మేనిఫెస్టోను రూపొందించారు.

- ఆర్.నాగరాజు, నిరుద్యోగి, విశాఖపట్నం

సూపర్ సిక్స్ పథకాలు అద్భుతం



కూటమి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటున్నది. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాలు హైలెట్‌గా చెప్పవచ్చు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు నెలకు రూ.1500, రైతులకు ఏడాదికి రూ.20 వేలు, పాఠశాలకు వెళ్లే ప్రతి పిల్లవాడికి ఏడాదికి రూ.15 వేలు ఇవ్వడం చాలా గొప్ప విషయం. డీఎస్సీపై తొలిసంతకం, నిరుద్యోగ భృతి హామీలు యువతను ఆకర్షిస్తున్నాయి. కూటమి విజయానికి మేనిఫెస్టో ప్రధాన భూమిక పోషిస్తుందని చెప్పడంలో సందేహంలేదు.

- పలాసి రామారావు, తాజంగి, చింతపల్లి మండలం

విశాఖ జిల్లాలో 8 వేల మంది అంధ ఓటర్లు

- బ్రెయిలీ లిపిలో బ్యాలెట్ పత్రాలు

విశాఖపట్నం, మే 9 (ఆంధ్రజ్యోతి): ఈనెల 13న జరగనున్న ఎన్నికల పోలింగ్‌లో దివ్యాంగులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. విశాఖ జిల్లాలో ఈ కేటగిరీలో సుమారు ఎనిమిదివేల మంది అంధ ఓటర్లు ఉన్నట్టు గుర్తించారు. వీరిలో కొద్దిమంది మాత్రమే ఇంటి దగ్గర ఓటు వేశారు. మిగిలిన వారంతా తమ పరిధిలోని పోలింగ్ కేంద్రంలో ఈనెల 13న ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. అంధులు ఓటువేయడానికి వీలుగా ప్రతి పోలింగ్ కేంద్రంలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీచేస్తున్న అభ్యర్థులతో కూడిన బ్యాలెట్ పేపరు బ్రెయిలీ లిపిలో అందుబాటులో ఉంచుతారు. పోలింగ్ అధికారి వద్ద ఈ బ్యాలెట్ తీసుకుని, అందులో వరుస సంఖ్యలో అభ్యర్థుల పేర్లను తెలుసుకుంటారు. తరువాత ఓటు వేసేందుకు సహాయకుని సాయం తీసుకుంటారు. అంధ ఓటర్లు తమతో సహాయకుడ్ని తీసుకురావచ్చు లేదా పోలింగ్ కేంద్రంలో ఎవరి నుంచి అయినా సాయం కోరే వెసులుబాటు ఉంది. ఆ వ్యక్తి సాయంతో ఈవీఎం ఉండే చోటకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకుంటారు. దీనికి సంబంధించి దివ్యాంగుల శాఖ ఇప్పటికే అంధులకు సమాచారం అందించింది.

భీమిలిలో పాగా వేద్దాం!



వి కన్వెన్షన్‌లో జరిగిన మహిళా సాధికార సమావేశంలో తన మనవళ్లకు తలపాగా చుడుతున్న గంటా

అరకులోయలో హోరాహోరీ

- 2009లో పార్లమెంటు నియోజకవర్గం ఏర్పాటు
- ఇప్పటికి మూడుసార్లు ఎన్నికలు
- వైసీపీ రెండుసార్లు, కాంగ్రెస్ ఒకసారి గెలుపు
- ఈసారి కూటమి అభ్యర్థినిగా కొత్తపల్లి గీత, వైసీపీ తరపున తనూజరాణి, సీపీఎం అభ్యర్థిగా అప్పలనర్స

మొత్తం ఓటర్లు	15,54,633
పురుషులు	7,53,709 మంది
మహిళలు	8,00,813 మంది
ఇతరులు	111 మంది



వైరిచర్ల కిశోర్‌చంద్రదేవ్



కొత్తపల్లి గీత(బీజేపీ)



తనుజారాణి (వైసీపీ)



గొడ్డేటి మాధవి

(పాడేరు-ఆంధ్రజ్యోతి)

నియోజకవర్గాల పునర్విభజనతో 2009లో కొత్తగా అరకులోయ కేంద్రంగా లోక్‌సభ స్థానం ఏర్పాటైంది. అప్పటివరకు అరకులోయ, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఖమ్మం జిల్లా భద్రాచలం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఉండేవి. 2009లో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని పాడేరు, అరకులోయ అసెంబ్లీ స్థానాలు, తూర్పుగోదావరి జిల్లాలోని రంపచోడవరం, విజయనగరం జిల్లాలోని సాలూరు, కురుపాం, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాలోని పాలకొండ అసెంబ్లీ స్థానాలతో అరకులోయ పార్లమెంటు నియోజకవర్గాన్ని ఏర్పాటుచేశారు. 2022లో కొత్త జిల్లాల ఏర్పాటుతో పాడేరు, అరకులోయ, రంపచోడవరం అల్లూరి సీతారామరాజు జిల్లాలోకి రాగా, సాలూరు, కురుపాం, పార్వతీపురం, పాలకొండ అసెంబ్లీ స్థానాలు పార్వతీపురం మన్యం జిల్లాలోకి వచ్చాయి.

అరకులోయ తొలి ఎంపీ కిశోర్‌చంద్రదేవ్

అరకులోయ నియోజకవర్గానికి తొలిసారి 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వైరిచర్ల కిశోర్‌చంద్రదేవ్ తన సమీప ప్రత్యర్థి సీపీఎం అభ్యర్థి మిడియం బాబూరావుపై 1,92,444 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కిశోర్‌చంద్రదేవ్‌కు 3,60,448 ఓట్లు రాగా బాబూరావుకు 1,68,014 ఓట్లు వచ్చాయి. దీంతో అరకులోయ పార్లమెంట్ స్థానానికి తొలి ఎంపీగా కిశోర్‌చంద్రదేవ్ చరిత్రలో నిలిచిపోయారు. అలాగే కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ఆయన కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖా మంత్రిగా పదవి పొందారు. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి కొత్తపల్లి గీత ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణిపై 91,398 ఓట్ల మెజారిటీ విజయం సాధించారు. కొత్తపల్లి గీతకు 4,13,191 ఓట్లు రాగా గుమ్మడి సంధ్యారాణికి 3,21,793 ఓట్లు వచ్చాయి. 2019 ఎన్నికల్లో టీడీపీ ఎంపీ అభ్యర్థిగా వైరిచర్ల కిశోర్‌చంద్రదేవ్ పోటీ చేయగా, వైసీపీ అభ్యర్థిగా గొడ్డేటి మాధవి బరిలోకి దిగారు. ఈ ఎన్నికల్లో కిశోర్‌చంద్రదేవ్‌పై మాధవి 2,21,398 ఓట్ల మెజారిటీతో విజయంసాధించారు. మాధవికి 5,57,561 ఓట్లు రాగా, కిశోర్‌చంద్రదేవ్‌కు 3,36,163 ఓట్లు వచ్చాయి. ఈసారి కూటమి (తెలుగుదేశం, జనసేన, బీజేపీ) అభ్యర్థిగా కొత్తపల్లి గీత పోటీ చేస్తుండగా వైసీపీ అభ్యర్థినిగా తనూజరాణి, సీపీఎం తరపున అప్పలనర్స పోటీ చేస్తున్నారు.

ఓటర్లు

అరకులోయ పార్లమెంట్ స్థానం పరిధిలో మొత్తం 15,54,633 మంది ఓటర్లున్నారు. వారిలో పురుషులు 7,53,709 మంది, మహిళలు 8,00,813 మంది, ఇతరులు 111 మంది ఉన్నారు. అలాగే ఈ పార్లమెంటు స్థానం అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. అవి రంపచోడవరం (ఎస్టీ), పాడేరు (ఎస్టీ), అరకులోయ (ఎస్టీ), పార్వతీపురం (ఎస్సీ), కురుపాం(ఎస్టీ), పాలకొండ (ఎస్టీ), సాలూరు (ఎస్టీ). ఎంపీతో పాటు ఆరు అసెంబ్లీ స్థానాలు ఎస్టీ రిజర్వుడు కాగా పార్వతీపురం ఒక్కటే ఎస్సీ రిజర్వుడు. దీంతో అరకులోయ పార్లమెంట్ స్థానానికి ఒక ప్రత్యేకత ఉంది.

ఎంపీ స్థానానికి 13 మంది అభ్యర్థులు పోటీ....

అరకులోయ పార్లమెంటు స్థానానికి 13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కాని ప్రధాన పార్టీల అభ్యర్థులైన కొత్తపల్లి గీత (బీజేపీ), గుమ్మా తనుజారాణి (వైసీపీ), పి.అప్పలనర్స (సీపీఎం) మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. అలాగే వైసీపీ ప్రభుత్వంపై వ్యతిరేకత కూటమి అభ్యర్థికి అనుకూలంగా ఉంటుందని బీజేపీ, టీడీపీ, జనసేన శ్రేణులు భావిస్తుండగా, తామే మళ్లీ ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకుంటామని వైసీపీ ధీమాతో ఉంది. అధికార, విపక్షాలను ప్రజలు విశ్వసించరని తమకే పట్టం కడతారని సీపీఎం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నేతలు అంటున్నారు.

అరకులోయ ఎంపీ స్థానం పరిధిలో ఓటర్ల వివరాలు....

అసెంబ్లీ స్థానం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
పాలకొండ	94,969	1,00,036	15	1,95,020
కురుపాం	94,336	99,736	42	1,94,114
పార్వతీపురం	93,514	96,292	11	1,89,817
సాలూరు	99,770	1,04715	4	2,044,89
అరకులోయ	1,19,429	1,26,053	7	2,45,489
పాడేరు	1,19,790	1,28,581	16	2,28,387
రంపచోడవరం	1,31,901	1,45,400	16	2,77,317
మొత్తం	7,53,709	8,00,813	111	15,54,633




నిస్వార్థంగా ఓటు వేయాలి



ఓటరు నిజాయితీగా ఉండాలి. తాయిలాలకు, ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంలో ఓటు వేయాలి. ఇలాంటి ఆలోచనలు ఉండి ఓటు వేస్తే చట్టసభలకు మంచి వారు వెళ్తారు. వారి వల్ల సమాజానికి మేలు జరుగుతుంది. వక్రంగా ఆలోచించి, మంచి ప్రభుత్వం ఏర్పాటు కావాలనుకోవడం స్వార్థమే అవుతుంది. అభ్యర్థుల గుణగణాలు పరిశీలించి ఓటు వేయాలి. కుల, మత ప్రలోభాలకు లోనుకాకూడదు.

- టీవీ నాగేశ్వరరావు, విశాఖ

యువతకు ఉపాధి కల్పించాలి



నిస్వార్థ నేతలను ఎన్నుకోవాలి. దేశ సంపద పెంచే విధంగా ఆలోచించే నాయకుడు చట్టసభలకు వెళ్తే రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది. నిరుద్యోగ యువతకు పూర్తిస్థాయిలో ఉపాధి కల్పించాల్సి ఉంది. పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. విద్య వైద్యం ఉచితంగా అందించాలి. ఇలాంటి వాటికి ప్రాధాన్యత ఇచ్చే వారు ఏపార్టీ వారైనా గెలిపించాలి. ఓటు వేసే ముందు ఆలోచించాలి.

- నర్రా సీతామహాలక్ష్మి, ఎండాడ

మీరూ పంపించండి

ఎన్నికల వేడి మొదలయ్యింది. పార్టీలు, అభ్యర్థులు సమరాంగణానికి సిద్ధమవుతున్నారు. ఎటువంటి వారు అధికారంలోకి రావాలని మీరు కోరుకుంటున్నారు? పాలకులు ఎలా ఉండాలనుకుం టున్నారు?, ఏం చేయాలని కోరుకుం టున్నారు? ...అభిప్రాయం ఏదైనా మీ మనసులో మాట మాతో పంచుకోండి. దాన్ని 'ఆంధ్రజ్యోతి' పాఠకుల ముందుంచుతాం. ఇంకెందుకు ఆలస్యం మీ అభిప్రాయాన్ని, ఫోటోతో సహా ఈ నంబరుకు వాట్సాప్ చేయండి.

వాట్సాప్ నంబర్ ... 9848212243

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

రానున్న సార్వత్రిక ఎన్నికలను రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. విజయమే లక్ష్యంగా వ్యూహ, ప్రతివ్యూహాలను రచిస్తున్నాయి. అధికారంలోకి రావడానికి సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. ఇటు కూటమి, అటు అధికార వైసీపీ...మేనిఫెస్టోలను విడుదల చేశాయి. ఆయా పార్టీలకు చెందిన శ్రేణులు మేనిఫెస్టోలను ప్రజల్లోకి తీసుకువెళుతున్నాయి. ఈ రెండు మేనిఫెస్టోలపైనా పెద్దఎత్తున ప్రజల్లో చర్చ జరుగుతోంది. రెండు మేనిఫెస్టోలను పోల్చి చూస్తున్న ప్రజలు టీడీపీ, జనసేన, బీజేపీ విడుదల చేసిన మేనిఫెస్టో పట్ల ఆకర్షితులవుతున్నారు. అన్ని వర్గాలకు మేలు చేకూర్చేదిగా కూటమి మేనిఫెస్టో ఉందన్న భావనను అధికశాతం మంది వ్యక్తపరుస్తున్నారు. ప్రస్తుతం వైసీపీ అమలు చేస్తున్న పథకాలకు మించి లబ్ధి చేకూర్చేలా ఉండడంతో ప్రజలు తెలుగుదేశం, జనసేన మేనిఫెస్టో వైపు ఆకర్షితులవుతున్నారు. అన్ని వర్గాలకు మేలు చేకూర్చేలా మేనిఫెస్టో ఉండడం కూడా కూటమి పార్టీలకు చెందిన అభ్యర్థులకు కలిసి వస్తోంది. మేనిఫెస్టోకు ప్రజల నుంచి ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన వస్తుండడంతో అభ్యర్థులతోపాటు నాయకులు కూడా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

కూటమికి కలిసొస్తున్న మేనిఫెస్టో

సూపర్ సిక్స్, ఇతర పథకాలపై ఓటర్లలో సానుకూల స్పందన



మహిళల్లో సానుకూలత..



కూటమి మేనిఫెస్టోలో పలు అంశాలు మహిళలకు భారీగా లబ్ధిని చేకూర్చేలా ఉన్నాయి. దీంతో మహిళలంతా కూటమి వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పన ఇస్తామన్న హామీ కీలకంగా మారింది. పెరిగిన నిత్యావసర సరకుల ధరలు, ఇతర ఖర్చులతో ఇల్లు గడవడం కూడా కష్టంగా మారుతోందని, ఈ తరుణంలో నెలకు రూ.1500 ఆర్థిక సాయాన్ని చెల్లించడం ఆర్థిక భరోసాను కల్పించినట్టు అవుతుందన్న రామ్‌నగర్‌కు చెందిన శ్రీలక్ష్మి పేర్కొన్నారు. ఇంటింటికీ ప్రచారానికి వెళ్లినప్పుడు మహిళలంతా ఈ స్కీమ్ గురించే చెబుతున్నారని కూటమికి చెందిన ముఖ్య నేత ఒకరు చెప్పారు. అదేవిధంగా ఉచిత బస్సు ప్రయాణం పట్ల మహిళల్లో హర్షం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా కాలేజీలకు, ఉద్యోగాలకు వెళ్లేవారు ఈ పథకం పట్ల సానుకూలతను వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం వల్ల ప్రతినెలా కనీసం వేయి నుంచి రెండు వేల రూపాయల వరకు ఆదా అవుతాయని, ఇది ఆర్థికంగా తమకు లబ్ధిని చేకూరుస్తుందని మహిళలు చెబుతున్నారు. అదేవిధంగా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకంతో కనీసం నాలుగు వేల రూపాయల అదనపు భారం తగ్గుతుందన్న భావనను వ్యక్తం చేస్తున్నారు.

పెన్షనర్స్‌లో ఆనందం..



కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్‌ను నాలుగు వేల రూపాయలకు పెంచుతామని, అది కూడా ఏప్రిల్ నెల నుంచే చెల్లిస్తామని ఇచ్చిన హామీపై పెన్షనర్స్‌లో ఆనందం వ్యక్తంఅవుతోంది. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం రూ.3 వేలు పెన్షన్ ఇస్తోంది. టీడీపీ హయాంలో రెండు వేల రూపాయలు ఇవ్వగా దానిని మూడు వేలు చేయడానికి అధికార పార్టీకి ఐదేళ్లు పట్టింది. కానీ, టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నాలుగు వేల రూపాయలు ఇస్తామని చెప్పడం పట్ల పెన్షనర్స్‌లో ఆనందం వ్యక్తమవుతోంది. అలాగే దివ్యాంగులకు రూ.ఆరు వేలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి రూ.పది వేలు చొప్పున పెన్షన్ అందించాలన్న నిర్ణయం పట్ల సానుకూలత వ్యక్తమవుతోంది.

నెలకు ఒక్కో మహిళకు రూ.4 వేలు లబ్ధి



టీడీపీ, బీజేపీ, జనసేన ప్రకటించిన మేనిఫెస్టో అన్ని వర్గాలకు అండగా ఉండేలా ఉంది. ముఖ్యంగా మహిళలకు ఆర్థిక భరోసాను కల్పించే పథకాలు ఎన్నో ఉన్నాయి. ప్రతినెలా రూ.1500 ఆర్థిక సాయం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా నెలకు కనీసం ఒక్కో మహిళకు రూ.4 వేల వరకు ఆర్థిక ప్రయోజనం దక్కేలా ఈ పథకాలు ఉన్నాయి. చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్న ఎన్నో కుటుంబాల్లో కూటమి మేనిఫెస్టో ఆశలను చిగురింపజేస్తోంది. ఆర్థిక ఇబ్బందులకు ఈ పథకాలతో చెక్ పడుతుంది. అన్ని వర్గాల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని కూటమి ఈ మేనిఫెస్టో రూపొందించినట్టు ఉంది.

- బి.వేలంగణి, గృహిణి, ఐటీఐ జంక్షన్

మహిళలకు సాంత్వన



పెరిగిన నిత్యావసర సరకుల ధరలు, విద్యుత్/ఆర్టీసీ చార్జీల పెంపుతో ఆర్థికంగా కుటుంబాలు అల్లకల్లోలం అవుతున్నాయి. ప్రతి కుటుంబంపై గడిచిన కొన్నాళ్లుగా భారం పెరిగింది. ఇదంతా మహిళలను తీవ్రమైన ఒత్తిడికి గురిచేస్తోంది. కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోతో మహిళలకు సాంత్వన లభించనుంది. మహిళలకు నెలకు రూ.1500 సాయం వారి నెలవారీ ఖర్చులకు ఉపయోగపడుతుంది.

- ఎస్.మంగ, గృహిణి, మురళీనగర్, విశాఖపట్నం

డీఎస్సీపై తొలి సంతకం చేస్తామనడం సంతోషం



అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీపై సంతకం చేస్తామని చెప్పడం ఆనందంగా ఉంది. వేలాది మంది నిరుద్యోగులు డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారు. ప్రైవేటు రంగంలో కూడా 20 లక్షల ఉద్యోగాలను కల్పించడం ద్వారా నిరుద్యోగాన్ని పూర్తిగా తగ్గించేందుకు అవకాశం ఉంది. ఉద్యోగాల కోసం ప్రిపరేషన్‌లో ఉండే నిరుద్యోగులకు ప్రతినెలా కనీసం రూ.5 వేలు వరకు ఖర్చు అవుతోంది. చదువుతున్నామన్న ఉద్దేశంతో ఇంట్లో వాళ్లు అప్పులు చేసి మరీ ఇస్తున్నారు. ఇప్పుడు నిరుద్యోగ భృతిని ప్రభుత్వం ఇవ్వడం వల్ల ఆర్థికంగా కుటుంబంపై ఒత్తిడి తగ్గుతుంది. ఇది ఒకరకంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు సానుకూల వాతావరణంలో చదువుకునేందుకు అవకాశాన్ని కల్పిస్తుంది.

- ఎం.సాయికుమార్, నిరుద్యోగి, విశాఖపట్నం

నిరుద్యోగుల్లో హర్షం



అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేస్తామని చంద్రబాబునాయుడు చెప్పడంపై నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాలు సాధించేంత వరకు నిరుద్యోగులకు రూ.3 వేలు చొప్పున భృతి చెల్లిస్తామన్న హామీ కూడా యువతను ఆకట్టుకుంటోంది. ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన నైపుణ్యాలు సాధించేలా చేయడంతోపాటు ఏడాదికి నాలుగు లక్షల చొప్పున మొత్తం 20 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించడంపై నిరుద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ హామీలతో దాదాపు 80 శాతం మంది యువత కూటమి వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రచారానికి వెళ్లిన సమయంలో యువత నుంచి సానుకూల లభించడం కనిపిస్తోందని కూటమి నేతలు చెబుతున్నారు.

అభివృద్ధి.. సంక్షేమం

చంద్రబాబునాయుడు ఒక్క సంక్షేమానికే కాకుండా...రాష్ట్ర అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇస్తారన్న నమ్మకం సర్వత్రా వ్యక్తమవుతోంది. గడిచిన ఐదేళ్లలో పెద్దగా పరిశ్రమలు రాలేదని, చంద్రబాబునాయుడు తనకున్న అనుభవాన్ని ఉపయోగించి పరిశ్రమలు ఏర్పాటు చేయించగలిగితే... పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్న భావన యువతలో వ్యక్తమవుతోంది. ఇది కూడా కూటమికి సానుకూలంగా కనిపిస్తోంది. ఏదిఏమైనా కూటమి మేనిఫెస్టో అభ్యర్థులకు బలంగా మారింది.

కూటమి మేనిఫెస్టోతో పేద వర్గాలకు మేలు



కూటమి పార్టీలు ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టో బాగుంది. కచ్చితంగా అమలు చేసినట్టయితే పేద వర్గాలకు మేలు జరుగుతుంది. పింఛన్ నెలకు రూ.నాలుగు వేలకు పెంచడం, ఇంట్లో ఉండే ఆడబిడ్డకు నెలకు రూ.1500 ప్రకటించడం, ముఖ్యంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామనడం వల్ల పేద వర్గాలకు ఆర్థిక భారం తగ్గుతుంది. అలాగే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం మంచి నిర్ణయం.

- మావూరి రవికుమార్, వెల్డర్, అనకాపల్లి

సకల జనులకు మేలు



కూటమి మేనిఫెస్టో సకల జనులకు మేలు చేస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాలను అక్కున చేర్చుకునేలా ఉంది. పెంఛన్ పెంపు లక్షలాది మందికి భరోసా కల్పిస్తుంది. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారు. రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ప్రకటించారు. మేనిఫెస్టో అమలుతో ఆదాయ వనరులు పెరగడం ద్వారా సుస్థిరమైన అభివృద్ధి సాధ్యపడుతుంది.

- తుమ్మూరి సుబ్రమణ్యం, వడ్డాది, బుచ్చెయ్యపేట మండలం

పేద, మధ్య తరగతికి లబ్ధి



తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి రూ.15 వేలు ఇస్తామని ప్రకటించడం సంతోషించదగ్గ విషయం. అలాగే ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500, అన్నదాత పథకంలో రైతులకు ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సాయం వంటి పథకాలు ఎంతో ఉపయోగపడతాయి. సూపర్ సిక్స్ పథకాల ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు జరుగుతుంది.

- పోలుపర్తి పెద్దబాబు, బలిఘట్టం

- కూటమి, వైసీపీ మేనిఫెస్టోలను పోల్చి చూసుకుంటున్న జనం
- అధికార పార్టీ మేనిఫెస్టో కంటే కూటమి మేనిఫెస్టో బాగుందనే అభిప్రాయం
- మహిళలను ఆకర్షిస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, ప్రతినెలా రూ.1500 ఆర్థిక సాయం, మూడు ఉచిత సిలిండర్లు హామీలు
- డీఎస్సీ, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి హామీలపై నిరుద్యోగుల్లో హర్షం
- ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళుతున్న మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు
- ప్రతి ఇంటికీ సంక్షేమం, అంతకు మించిన అభివృద్ధి నినాదంతో ప్రజల్లోకి అభ్యర్థులు



ఉద్యోగ అవకాశాలు కల్పనకు పెద్దపీట



నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కూటమి మేనిఫెస్టోల్లో పేర్కొన్న అంశాలు బాగున్నాయి. పోటీ పరీక్షల్లో ఉన్న యువతకు నిరుద్యోగ భృతితో వారికి లభిస్తుంది. ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు చేయాలనుకునే వారికి కూడా పెద్ద పీట వేసినట్టు కనిపిస్తోంది. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేలా ప్రణాళికలు వేయడం హర్షణీయం. ఇది ఎంతో మంది నిరుద్యోగులకు మేలు చేకూరుస్తుంది. ముఖ్యంగా కుటుంబ పరిస్థితులు వల్ల ఉన్నత చదువులు చదవలేక ప్రైవేటు రంగాల్లో, పరిశ్రమల్లో చేరాలనుకునే యువతకు ఇది హామీ మేలు చేకూరుస్తుంది. అన్ని వర్గాలకు అండగా ఉండేలా మేనిఫెస్టోను రూపొందించారు.

- ఆర్.నాగరాజు, నిరుద్యోగి, విశాఖపట్నం

సూపర్ సిక్స్ పథకాలు అద్భుతం



కూటమి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటున్నది. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాలు హైలెట్‌గా చెప్పవచ్చు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు నెలకు రూ.1500, రైతులకు ఏడాదికి రూ.20 వేలు, పాఠశాలకు వెళ్లే ప్రతి పిల్లవాడికి ఏడాదికి రూ.15 వేలు ఇవ్వడం చాలా గొప్ప విషయం. డీఎస్సీపై తొలిసంతకం, నిరుద్యోగ భృతి హామీలు యువతను ఆకర్షిస్తున్నాయి. కూటమి విజయానికి మేనిఫెస్టో ప్రధాన భూమిక పోషిస్తుందని చెప్పడంలో సందేహంలేదు.

- పలాసి రామారావు, తాజంగి, చింతపల్లి మండలం

విశాఖ జిల్లాలో 8 వేల మంది అంధ ఓటర్లు

- బ్రెయిలీ లిపిలో బ్యాలెట్ పత్రాలు

విశాఖపట్నం, మే 9 (ఆంధ్రజ్యోతి): ఈనెల 13న జరగనున్న ఎన్నికల పోలింగ్‌లో దివ్యాంగులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. విశాఖ జిల్లాలో ఈ కేటగిరీలో సుమారు ఎనిమిదివేల మంది అంధ ఓటర్లు ఉన్నట్టు గుర్తించారు. వీరిలో కొద్దిమంది మాత్రమే ఇంటి దగ్గర ఓటు వేశారు. మిగిలిన వారంతా తమ పరిధిలోని పోలింగ్ కేంద్రంలో ఈనెల 13న ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. అంధులు ఓటువేయడానికి వీలుగా ప్రతి పోలింగ్ కేంద్రంలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీచేస్తున్న అభ్యర్థులతో కూడిన బ్యాలెట్ పేపరు బ్రెయిలీ లిపిలో అందుబాటులో ఉంచుతారు. పోలింగ్ అధికారి వద్ద ఈ బ్యాలెట్ తీసుకుని, అందులో వరుస సంఖ్యలో అభ్యర్థుల పేర్లను తెలుసుకుంటారు. తరువాత ఓటు వేసేందుకు సహాయకుని సాయం తీసుకుంటారు. అంధ ఓటర్లు తమతో సహాయకుడ్ని తీసుకురావచ్చు లేదా పోలింగ్ కేంద్రంలో ఎవరి నుంచి అయినా సాయం కోరే వెసులుబాటు ఉంది. ఆ వ్యక్తి సాయంతో ఈవీఎం ఉండే చోటకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకుంటారు. దీనికి సంబంధించి దివ్యాంగుల శాఖ ఇప్పటికే అంధులకు సమాచారం అందించింది.

భీమిలిలో పాగా వేద్దాం!



వి కన్వెన్షన్‌లో జరిగిన మహిళా సాధికార సమావేశంలో తన మనవళ్లకు తలపాగా చుడుతున్న గంటా

అరకులోయలో హోరాహోరీ

- 2009లో పార్లమెంటు నియోజకవర్గం ఏర్పాటు
- ఇప్పటికి మూడుసార్లు ఎన్నికలు
- వైసీపీ రెండుసార్లు, కాంగ్రెస్ ఒకసారి గెలుపు
- ఈసారి కూటమి అభ్యర్థినిగా కొత్తపల్లి గీత, వైసీపీ తరపున తనూజరాణి, సీపీఎం అభ్యర్థిగా అప్పలనర్స

మొత్తం ఓటర్లు	15,54,633
పురుషులు	7,53,709 మంది
మహిళలు	8,00,813 మంది
ఇతరులు	111 మంది



వైరిచర్ల కిశోర్‌చంద్రదేవ్



కొత్తపల్లి గీత(బీజేపీ)



తనుజారాణి (వైసీపీ)



గొడ్డేటి మాధవి

(పాడేరు-ఆంధ్రజ్యోతి)

నియోజకవర్గాల పునర్విభజనతో 2009లో కొత్తగా అరకులోయ కేంద్రంగా లోక్‌సభ స్థానం ఏర్పాటైంది. అప్పటివరకు అరకులోయ, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఖమ్మం జిల్లా భద్రాచలం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఉండేవి. 2009లో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని పాడేరు, అరకులోయ అసెంబ్లీ స్థానాలు, తూర్పుగోదావరి జిల్లాలోని రంపచోడవరం, విజయనగరం జిల్లాలోని సాలూరు, కురుపాం, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాలోని పాలకొండ అసెంబ్లీ స్థానాలతో అరకులోయ పార్లమెంటు నియోజకవర్గాన్ని ఏర్పాటుచేశారు. 2022లో కొత్త జిల్లాల ఏర్పాటుతో పాడేరు, అరకులోయ, రంపచోడవరం అల్లూరి సీతారామరాజు జిల్లాలోకి రాగా, సాలూరు, కురుపాం, పార్వతీపురం, పాలకొండ అసెంబ్లీ స్థానాలు పార్వతీపురం మన్యం జిల్లాలోకి వచ్చాయి.

అరకులోయ తొలి ఎంపీ కిశోర్‌చంద్రదేవ్

అరకులోయ నియోజకవర్గానికి తొలిసారి 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వైరిచర్ల కిశోర్‌చంద్రదేవ్ తన సమీప ప్రత్యర్థి సీపీఎం అభ్యర్థి మిడియం బాబూరావుపై 1,92,444 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కిశోర్‌చంద్రదేవ్‌కు 3,60,448 ఓట్లు రాగా బాబూరావుకు 1,68,014 ఓట్లు వచ్చాయి. దీంతో అరకులోయ పార్లమెంట్ స్థానానికి తొలి ఎంపీగా కిశోర్‌చంద్రదేవ్ చరిత్రలో నిలిచిపోయారు. అలాగే కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ఆయన కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రిగా పదవి పొందారు. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి కొత్తపల్లి గీత ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణిపై 91,398 ఓట్ల మెజారిటీ విజయం సాధించారు. కొత్తపల్లి గీతకు 4,13,191 ఓట్లు రాగా గుమ్మడి సంధ్యారాణికి 3,21,793 ఓట్లు వచ్చాయి. 2019 ఎన్నికల్లో టీడీపీ ఎంపీ అభ్యర్థిగా వైరిచర్ల కిశోర్‌చంద్రదేవ్ పోటీ చేయగా, వైసీపీ అభ్యర్థిగా గొడ్డేటి మాధవి బరిలోకి దిగారు. ఈ ఎన్నికల్లో కిశోర్‌చంద్రదేవ్‌పై మాధవి 2,21,398 ఓట్ల మెజారిటీతో విజయంసాధించారు. మాధవికి 5,57,561 ఓట్లు రాగా, కిశోర్‌చంద్రదేవ్‌కు 3,36,163 ఓట్లు వచ్చాయి. ఈసారి కూటమి (తెలుగుదేశం, జనసేన, బీజేపీ) అభ్యర్థిగా కొత్తపల్లి గీత పోటీ చేస్తుండగా వైసీపీ అభ్యర్థినిగా తనూజరాణి, సీపీఎం తరపున అప్పలనర్స పోటీ చేస్తున్నారు.

ఓటర్లు

అరకులోయ పార్లమెంట్ స్థానం పరిధిలో మొత్తం 15,54,633 మంది ఓటర్లున్నారు. వారిలో పురుషులు 7,53,709 మంది, మహిళలు 8,00,813 మంది, ఇతరులు 111 మంది ఉన్నారు. అలాగే ఈ పార్లమెంటు స్థానం అల్లూరి సీతారామ రాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. అవి రంపచోడవరం (ఎస్టీ), పాడేరు (ఎస్టీ), అరకులోయ (ఎస్టీ), పార్వతీపురం (ఎస్సీ), కురుపాం(ఎస్టీ), పాలకొండ (ఎస్టీ), సాలూరు (ఎస్టీ). ఎంపీతో పాటు ఆరు అసెంబ్లీ స్థానాలు ఎస్టీ రిజర్వుడు కాగా పార్వతీపురం ఒక్కటే ఎస్సీ రిజర్వుడు. దీంతో అరకులోయ పార్లమెంట్ స్థానానికి ఒక ప్రత్యేకత ఉంది.

ఎంపీ స్థానానికి 13 మంది అభ్యర్థులు పోటీ....

అరకులోయ పార్లమెంటు స్థానానికి 13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కాని ప్రధాన పార్టీల అభ్యర్థులైన కొత్తపల్లి గీత (బీజేపీ), గుమ్మా తనుజారాణి (వైసీపీ), పి.అప్పలనర్స (సీపీఎం) మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. అలాగే వైసీపీ ప్రభుత్వంపై వ్యతిరేకత కూటమి అభ్యర్థికి అనుకూలంగా ఉంటుందని బీజేపీ, టీడీపీ, జనసేన శ్రేణులు భావిస్తుండగా, తామే మళ్లీ ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకుంటామని వైసీపీ ధీమాతో ఉంది. అధికార, విపక్షాలను ప్రజలు విశ్వసించరని తమకే పట్టం కడతారని సీపీఎం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నేతలు అంటున్నారు.

అరకులోయ ఎంపీ స్థానం పరిధిలో ఓటర్ల వివరాలు....

అసెంబ్లీ స్థానం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
పాలకొండ	94,969	1,00,036	15	1,95,020
కురుపాం	94,336	99,736	42	1,94,114
పార్వతీపురం	93,514	96,292	11	1,89,817
సాలూరు	99,770	1,04715	4	2,044,89
అరకులోయ	1,19,429	1,26,053	7	2,45,489
పాడేరు	1,19,790	1,28,581	16	2,28,387
రంపచోడవరం	1,31,901	1,45,400	16	2,77,317
మొత్తం	7,53,709	8,00,813	111	15,54,633

ఓటరు మాట

నిస్వార్థంగా ఓటు వేయాలి



ఓటరు నిజాయితీగా ఉండాలి. తాయిలాలకు, ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంలో ఓటు వేయాలి. ఇలాంటి ఆలోచనలు ఉండి ఓటు వేస్తే చట్టసభలకు మంచి వారు వెళ్తారు. వారి వల్ల సమాజానికి మేలు జరుగుతుంది. వక్రంగా ఆలోచించి, మంచి ప్రభుత్వం ఏర్పాటు కావాలనుకోవడం స్వార్థమే అవుతుంది. అభ్యర్థుల గుణగణాలు పరిశీలించి ఓటు వేయాలి, కుల, మత ప్రలోభాలకు లోనుకాకూడదు.

- టీవీ నాగేశ్వరరావు, విశాఖ

యువతకు ఉపాధి కల్పించాలి



నిస్వార్థ నేతలను ఎన్నుకోవాలి. దేశ సంపద పెంచే విధంగా ఆలోచించే నాయకుడు చట్టసభలకు వెళ్తే రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది. నిరుద్యోగ యువతకు పూర్తిస్థాయిలో ఉపాధి కల్పించాల్సి ఉంది. పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. విద్య వైద్యం ఉచితంగా అందించాలి. ఇలాంటి వాటికి ప్రాధాన్యత ఇచ్చే వారు ఏపార్టీ వారైనా గెలిపించాలి. ఓటు వేసే ముందు ఆలోచించాలి.

- నర్రా సీతామహాలక్ష్మి, ఎండాడ

మీరూ పంపించండి

ఎన్నికల వేడి మొదలయ్యింది. పార్టీలు, అభ్యర్థులు సమరాంగణానికి సిద్ధమవుతున్నారు. ఎటువంటి వారు అధికారంలోకి రావాలని మీరు కోరుకుంటున్నారు? పాలకులు ఎలా ఉండాలనుకుం టున్నారు?, ఏం చేయాలని కోరుకుంటున్నారు? ...అభిప్రాయం ఏదైనా మీ మనసులో మాట మాతో పంచుకోండి. దాన్ని 'ఆంధ్రజ్యోతి' పాఠకుల ముందుంచుతాం. ఇంకెందుకు ఆలస్యం మీ అభిప్రాయాన్ని, ఫోటోతో సహా ఈ నంబరుకు వాట్సాప్ చేయండి.

వాట్సాప్ నంబర్ ... 9848212243

Format C-1

(For candidate to publish in Newspapers, TV)

Declaration about the criminal cases

(As per the judgment dated 25th September, 2018 of the Honorable Supreme Court WP (Civil) No. 536 of 2011
(Public Interest Foundation & Others Vs Union of India & Another)

Name and Address of the Candidate : **CHINTAKAYALA AYYANNAPATRUDU, S/o Varahaludora (late), 14-394, Velama Veedhi, Narsipatnam, Narsipatnam Municipality, Anakapalli District - 531116.**

Name of the Political Party : **TeluguDesam Party**

Name of the Election : **General Assembly Election**

Name of the Constituency : **Narsipatnam Constituency**

I, **CHINTAKAYALA AYYANNAPATRDU,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal and antecedents:

(A) Pending criminal cases

Sl.No.	Name of the Court	Case No & Date	Status of the case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1		FIR No. 212/2023 Dated:23.08.2023 Atkur PS, Hanuman Junction, Krishna Dt.	Under Investigation	**Under section 153A, 354A (i) (iv), 504, 505(2), 509 IPC** Alleged that the accused made comments against Smt. Roja, minister with abusive words intentionally insulted the modesty of women and also made personal accusations against Hon'ble chief minister by calling "psycho nakoduku, ardhikaugravaadhi, dhanapisaachi" etc with an intension to promote feelings of the enmity hateredness between two parties
2	Hon'ble Chief Metropolitan Magistrate Court, Visakhapatnam	FIR No.64/2022 Dated: 02.11.2022, CID PS, Mangalagiri, Amaravathi, AP	Under Investigation	**Under section 464, 467, 471, 474 r/w 120-B and 34 IPC** A compound wall covering the joint house belongs to two sons of the accused was demolished alleging that 0.02 cents of government land was encroached and NOC is fabricated, forged and attested the NOC have to sign by virtue of force used by the accused.
3	Addl. J.C.J cum J.F.C.M at Narsipatnam	FIR No. 317/2022 Dated. 22.06.2022, III Town PS, Visakhapatnam	1) The Hon'ble high court in CP no 4732 of 2022, Dt.13-10-2022 & Dt.26-12-2022 issued orders granting interim stay of further proceedings including arrest of the individual	**Under section 153, 153-a, 504, 505, 500 IPC and Section 67 ITA act 2000-2008** Alleged that the accused posted a message in his social media account by making offensivecomments "Amma A2 ne cunning plan ki vidhyarthulanibalichesthaava? Quidprocokiladilu, AU lo condom reddykabja" etc and promoting enmity between different groups and maligned the reputation of AU
4		FIR No. 80/2022, Dt: 16.04.2022, Narsipatnam Town PS	1) The Hon'ble high court in CRP no. 2834 of 2022 Dt: 20.04.2022 issued stay orders for further proceedings in Crime No: 80 of 2022 2) Under Investgation	**Under section 353, 294-A, 294-B, 504, 505(1)B, 505(2), 506 r/w 34 IPC** Alleged on the occasion of Temple festival bandhobusth the accused obstructed the duties of police and gave speech, intentionally insulted the police, provoked the public peace, fear or alarm to the public and induce to commit offence against public tranquility at the time of religious worship
5		FIR No. 105/2022 Dated: 20.02.2022, Nallajerla PS, West Godavari Dt.	The Hon'ble high court in CRP num 1257 of 2022 Dt: 24.02.2022 issued stay orders of all further proceedings in FIR including arrest.	**Under section 153a, 505(2), 506 IPC** While inaugurating NTR staute at Nallajerla village and mandal the accused commented against shri Jagan Mohan Reddy, CM with filthy language and created dispute between the different political parties with criminal intimidation
6		FIR FIR No.293/2021 Dt: 24.11.2021, Narsipatnam Town PS	1) The High court issued orders in CRP No. 6857 of 2021, directing the investigation officer to follow the processor under section 41 A CRPC 2) Under Investigation	**Under section 188, 353, 153(a), 505, 504, 269, 270 r/w 34 IPC, 3 PA-1922, 3 EDA 1897, 51(b) DMA - 2025, 30 PA - 1861** The accused and 16 others obstructed the police while discharging their duties and insulted police department and create fear, alarm to the public without following precautions and disobey the order promulgated by the police.
7		FIR No. 621/2021 Dated: 24.09.2021, Arundalpet PS, Guntur Urban	1) The Hon'ble high court in CP No.2276 of 2020, Dt.22-06-2020 passed interim orders by staying arrest. 2) Under Investigation	**Under section 294, 504, 509 IPC, 3(1)(r), 3 (2) (va) SC ST POA act** Alleged that on the occasion of inauguration of statue of Ex speaker shri Kodela Shiva Prasad, the accused used to immoral, vulgar and rude comments against shri Jagan Mohan Reddy, Chief Minister and Suchitra, Hon'ble Home Minister to create false impression in the minds of the people.
8		FIR No. 217/2021 Dated: 18.09.2021, Nakarekal PS, Guntur	The Hon'ble high court in IA num 2 of 2021 in CRLP No 5476 of 2021 Dt: 01.10.2021 issued stay order of further proceedings including taking coercive steps like arrest etc.,	**Under section 188, 270, 504, 505(2), 509 IPC, 51(b) DM act - 2005 section 3(1)(r) SC ST POA act** Alleged that while inaugurating Kodela Shiva Prasad statue the accused abused shri jaganmohanreddy,CM as well as insulted the modesty of Hon'ble Home minister who is a woman and belongs to SC community in filthy language, thereby promoting enmity between different groups on the ground of religious and parties which are prejudicial to maintain harmony in the village
9		FIR No. 216/2021 Dated: 17.09.2021, Nakarekal PS, Guntur District	Under Investigation	**Under section 153(A), 505, 504, 501 IPC** Alleged that while inaugurating Kodela Shiva Prasad statue the accused abused shri jaganmohanreddy,CM in filthy language, thereby promoting enmity between different groups on the ground of religious and parties which are prejudicial to maintain harmony in the village
10	JFCM cum PJCJ Court, Tuni	FIR No. 104/2021 Dated: 09.07.2021, Kotananduru PS, Kakinada District C.C.No.04/2023, Dt:27.01.2023	Charge sheet filed. Await summons of accused	**Under section 188, 269, 270 IPC** Alleged that the accused and others violated the orders promulgated by the government with regards to COVID and negligently by doing act known to be likely to spread infections of any disease dangerous to life
11		FIR No. 777/2020, Dt: 16.06.2020, Narsipatnam Town PS	1) The Hon'ble high court in CP No.2276 of 2020, Dt.22-06-2020 passed interim orders by staying arrest. 2) Under Investigation	**Under Section 354 A1 (iv), 500, 504, 505 (1)(b), 505(2), 506 and 509 IPC** Alleged that the accused speaks that the municipal commissioner failed to arrange the photo frame of Latchapatrudu in the office of the municipal commissioner. The accused may be disordered her clothes and intentionally insulted her and defamed in the public
12	Addl. J.C.J cum J.F.C.M at Narsipatnam	FIR No.774/2020 Dt: 15.06.2020, Narsipatnam Town PS C.C 1217/2021 Dt: 11.09.2021	Await summons of accused	**Under Section 188, 269,270 r/w 34 IPC, 30 PA - 1861, 51(b) DMA - 2005, 3 EDA 1897** Accused and other TDP leaders gathered in front of the municipal office narsipatnam and violated the rules and conditions of COVID and orders promulgated by the government for control of COVID 19
13	Principal District and Sessions Judge court for SC ST Court cum XI ADJ Court at Visakhapatnam	FIR No. 690/2020 Dt:28.05.2020 Narsipatnam Town PS S.C.No.(special) 114/2021 Dt: 06.09.2021	Examination U/s 239 CRPC	**Under section 3(1)(r), 3(1)(u), SC ST POA** Alleged that abused and insulted SC people in the general public on the pretext of earlier the SC caste people stayed at outskirts of the village and now how they are residing in the middle of the village along with other caste people
14		FIR No. 221/2020 Dated. 16.05.2020, Korukonda PS, Rajahmundry District	Under Investigation	**U/s 143, 188, 269, 270 r/w 34 IPC 2,3,4 EDA Act** Alleged that complainant and police officials of Korukonda, while performing duties the accused and 16 others violated COVID rules, not maintaining social distance and visited government distribution of lands atBurugupudi Village
15	Addl. J.C.J cum J.F.C.M at Narsipatnam	FIR No.10/2020 Dt: 06.01.2020 Narsipatnam Town PS C.C 1693/2022 Dt:21.6.2022	Await summons of accused	**U/s 341, 188, 189, 504, 505(1) (B) r/w 117 IPC, 9-II APGA** Alleged that the accused conducted rally and meeting at Ambedkar statue without prior permission and gave speeches by threatening public servant and create fear or alarm against the public tranquility
16	Addl. J.C.J cum J.F.C.M at Narsipatnam	FIR No:542/2019, Dt:20.12.2019 Narsipatnam Town PS C.C 1694/2022, Dt: 21.6.2022	Await summons of accused	**U/s 179, 186, 189, 353,500 and 504 IPC** Alleged that the disputes arosed between the family member's police rushed and accused refused to answer the public servant and obstructed his duties, threatened and insulted the complainants
17	In the Hon'ble IV ACMM Court, Visakhapatnam	FIR No. 361/2019 Dated. 25.09.2019, III Town PS, Visakhapatnam	Charge sheet filed. Await summons to accused	**U/s 153(a), 500, 506 IPC** Alleged that the accused conducted the press meet at TDP office visakhapatnam, made comments against shri Jagan Mohan Reddy chief minister by touching his caste also reddy's are ruling the state with a view to aimed at disrupting public peace

(B) Details about the cases of Conviction criminal offences

S.No.	Name of the court & date(s) of order(s)	Description of the offence(s) & Punishment Imposed	Maximum Punishment Imposed
1	NIL	NIL	NIL

Sd/- **CHINTAKAYALA AYYANNAPATRUDU**
MLA Contesting Candidate, Narsiptanam.
Andhra Pradesh state legislative assembly-2024

కూటమి అభ్యర్థులకు ఎమ్మార్పీఎస్ మద్దతు


విజయకుమార్‌కు మద్దతు తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నేతలు

అచ్యుతాపురం, మే 9: తాము కూటమి అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టుమూరి మంగరాజు తెలిపారు. గురువారం ఆయన స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఎలమంచిలి అభ్యర్థి సుందరపు విజయకుమార్‌ను కలిసి మద్దతు తెలియజేశారు. ఈసందర్భంగా మంగరాజు మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో గాజుగ్లాసు, కమలం గుర్తులపై ఓటువేసి కూటమి అభ్యర్థుల విజయానికి కృషిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కొల్లి చిన్నఅప్పారావు, కాకినాడ కనకేశ్వరరావు, అప్పారావు, మహాలక్ష్మి, ఏడిద గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాల వద్ద బారులు


ఎలమంచిలిలో మద్యం దుకాణం వద్ద క్యూ కట్టిన జనం

ఎలమంచిలి, మే 9: పట్టణంలోని ప్రభుత్వ మద్యం దుకాణాల వద్ద గురువారం మద్యం కోసం మందుబాబులు క్యూ కట్టారు. తక్కువ ధరకు వచ్చే మద్యం సీసాల కోసం లైన్‌లో నిలబడ్డామని మందుబాబులు చెబుతున్నారు. దీనికితోడు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు కొన్ని రోజుల్లో మూసివేస్తారనే ప్రచారం జరుగుతోంది. దీంతో ముందు జాగ్రత్తగా మద్యం సీసాలు నిల్వ చేసుకునేందుకు కొనుగోలు చేస్తున్నామని మందుబాబులు తెలిపారు. పట్టణంలో ఉన్న అన్ని మద్యం దుకాణాల వద్ద రద్దీ పరిస్థితి కనిపించింది.

ఎలమంచిలిలో ప్రత్యేక బలగాల కవాతు


ఎలమంచిలిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

ఎలమంచిలి, మే 9 : సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించే ప్రక్రియలో భాగంగా గురువారం పట్టణ వీధుల్లో కేంద్ర ప్రత్యేక బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. పరవాడ డీఎస్పీ కేవీ.సత్యనారాయణ, సీఐ. గఫూర్, ట్రైనీ ఐపీఎస్ అధికారులతోపాటు ప్రత్యేక పోలీసు బలగాలు ఫ్లాగ్ మార్చ్ చేసుకుంటూ రూరల్ పోలీసు స్టేషన్ నుంచి దిమిలి రోడ్డు మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకూ సాగాయి. ఇందులో ఎస్‌ఐలు పాపినాయుడు, సింహాచలం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పాయకరావుపేటలో.. ఈనెల 13న సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు గురువారం పట్టణంలో ఎల్‌టీ.కాలనీ, ఇందిరాకాలనీ, దుర్గాకాలనీ తదితర ప్రాంతాల్లో ఎస్‌ఐ జోగారావు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎస్‌ఐ జోగారావు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలు ఎటువంటి ఒత్తిడిలకు లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో ఓటు వేయాలన్నారు. ఎన్నికల సమయంలో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినవారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఐటీబీపీ బలగాలు, పోలీసులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన, బీజేపీ ఎల్‌ఐసీ ఏజెంట్ల మద్దతు

» సుందరపు, పప్పలలను సత్కరించిన ఏజెంట్లు


విజయకుమార్‌ను సత్కరించిన ఎల్‌ఐసీ ఏజెంట్లు, ప్రతినిధులు

ఎలమంచిలి, మే 9: రాష్ట్ర అభ్యున్నతే ధ్యేయంగా కూటమి అభ్యర్థుల విజయానికి తమ మద్దతు ఉంటుందని ఎల్‌ఐసీ ఏజెంట్లు ప్రకటించారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ నేత రాజాన సూర్యనాగేశ్వరరావు, రామకృష్ణ ఆధ్వర్యంలో ఎల్‌ఐసీ ఏజెంట్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, జనసేన అసెంబ్లీ అభ్యర్థి సుందరపు విజయకుమార్‌లను ఎల్‌ఐసీ ఏజెంట్లు రాజాన సూర్యనాగేశ్వరరావు, పీఎస్, తిలక్, దేముళ్ల, రామకృష్ణ, శానాపతి సూర్యారావు సత్కరించారు. అనంతరం సుందరపు విజయ్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు చూపుతున్న ఆదరణను మరువలేనన్నారు. పప్పల చలపతిరావు మాట్లాడుతూ రాష్ట్ర అభ్యున్నతికి అందరి సహకారం అవసరం అని, కూటమి అభ్యర్థుల విజయానికి తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు కొలుకులూరి విజయబాబు, గొర్లె నానాజీ, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, బొద్దపు శ్రీను, నానేపల్లి సుబ్బయ్యనాయుడులు ఎలమంచిలి, పాయరావుపేట నియోజకవర్గాల ఎల్‌ఐసీ ఏజెంట్లు పాల్గొన్నారు.

ఉత్సాహంగా కూటమి ర్యాలీ

» అభ్యర్థులకు అడుగడుగునా నీరా'జనం'.. » కిక్కిరిసిన పట్టణ వీధులు.. » ఎలమంచిలిలో సీఎం రమేశ్, సుందరపు రోడ్ షో


కూటమి అభ్యర్థులకు బస్సు నుంచి చేతులు ఊపి మద్దతు తెలుపుతున్న జనం


జనసేన పార్టీ కార్యాలయం వద్ద ప్రారంభమైన బైక్ ర్యాలీ

ఎలమంచిలి, మే 9: పట్టణ ప్రధాన వీధులు గురువారం కూటమి శ్రేణుల ప్రచారంతో హోరెత్తింది. టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు నిర్వహించిన బైక్ ర్యాలీ కూటమి నేతలు, కార్యకర్తల్లో ఉత్సాహం నింపింది. కూటమి నేతలకు పట్టణ ప్రజలు నీరాజనం పలికారు. అడుగడుగునా మహిళలు హారతులు పట్టారు. దీంతో కూటమి శ్రేణులు సందడి చేశాయి. కూటమి అభ్యర్థులు బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు రమేశ్‌ల విజయం కోరుతూ చేపట్టిన బైక్ ర్యాలీకి పట్టణ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. రైల్వే స్టేషన్ రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ ఎల్‌ఐసీ కార్యాలయం, బస్టాండ్, ధర్మవరం, ఎన్టీఆర్ ఆర్ కాలనీ, తులసీనగర్, పాతవీధి, పెదపల్లి రోడ్డు, రామ్‌నగర్ మీదుగా ఎలమంచిలి వరకూ అట్టహాసంగా కొనసాగింది. ర్యాలీకి తరలివచ్చిన వేలాది మంది అభిమానులతో పట్టణ వీధులన్నీ కిక్కిరిసిపోయాయి. బీజేపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం.రమేశ్, జనసేన ఎలమంచిలి అభ్యర్థి సుందరపు విజయకుమార్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు ప్రచార రథంపై ఉండి ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీని కొనసాగించారు. ప్రచారం నిర్వహిస్తున్న నేతలకు బస్సులు, ఆటోలు, ఇతర వాహనాల్లో ప్రయాణిస్తున్న జనం ఉత్సాహంగా చేతులు ఊపుతూ అభిమానాన్ని చాటుకున్నారు. ధర్మవరం, యర్రవరం, కాకివానివీధి ప్రాంతాల్లోని మహిళలు ప్రచార రథానికి ఎదురుగా వచ్చి నేతలకు హారతులు పట్టారు. ధర్మవరం ప్రాంతంలో ప్రచార రథంపై నుంచి సీఎం రమేశ్ మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులకు ప్రజల నీరాజనాలు పడుతుంటే వైసీపీ నేతలకు ఏమీ పాలుపోవడం లేదని విమర్శించారు. కూటమి అభ్యర్థులకు ప్రజల మద్దతు చూస్తుంటే జగన్ లండన్‌కు వెళ్లిపోయే పరిస్థితి ఎదురవుతుందన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నరేంద్ర మోదీల కలయికతో రాష్ట్రం మరింత ముందుకు పోతుందని, అందుకు ప్రజలంతా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మరో మూడు రోజులు మా గెలుపు కోసం కష్టపడాలని.. మీ కోసం ఐదేళ్లు శ్రమించి రానున్న తరానికి ఉజ్వల భవిత ఉండేలా చేస్తామన్నారు. జనసేన అసెంబ్లీ సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ ప్రజారంజక పాలన కూటమి పార్టీల నేతలతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రజలంతా చూపుతున్న ఆదరాభిమానాలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు గొర్లె నానాజీ, బొద్దపు శ్రీను, కొటారు సాంబ, లవుడు లోవరాజు, నక్కా శివశంకర్, కొఠారు నరేష్ పాల్గొన్నారు.


సీఎం రమేశ్, సుందరపు విజయకుమార్‌లకు హారతులు పడుతున్న మహిళలు

ఉమ్మడి ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు

» టీడీపీ పాయకరావుపేట అభ్యర్థిని అనిత

ఎస్.రాయవరం, మే 9: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని టీడీపీ పాయకరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థిని వంగలపూడి అనిత అన్నారు. మండలంలోని దార్లపూడి, లింగరాజుపాలెం గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం వలన రాష్ట్రంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు కోలుకోలేని నష్టం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌కు ప్రజలకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు సైకిల్ గుర్తుపైన, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీఎం రమేశ్‌కు కమలం గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని అనిత కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎన్. వెంకటరాజు, దండు అచ్యుతరామరాజు, గణపతిరాజు, టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పాల్గొన్నారు.



లింగరాజుపాలెంలో ప్రచారం చేస్తున్న అనిత

వైసీపీ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

నక్కపల్లి, మే 9: వైసీపీ పాలనలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, ఇటువంటి రాక్షస పాలన జూన్ 4తో ముగింపు అవుతుందని టీడీపీ పాయకరావుపేట అభ్యర్థిని వంగలపూడి అనిత అన్నారు. మండలంలోని గునిపూడిలో గురువారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మహిళలు, వృద్ధులతో ఎంతో ఆప్యాయంగా పలకరించారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. జగన్ ఇంటికి పోవడం ఖాయమని చెప్పారు. ప్రజలందరికీ మేలు చేసే ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. పవన్ కల్యాణ్ రీల్ హీరో కాదని, రియల్ హీరోగా ఖ్యాతి పొందారని, కష్టకాలంలో అండగా వుంగే వ్యక్తిత్వం పవన్ కల్యాణ్‌దన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా సీఎం రమేశ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీకి ఓటేస్తే రాష్ట్రం అధోగతి పాలు

» జనసేన పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు

సబ్బవరం, మే 9: రాష్ట్ర భవిష్యత్తు కోసం రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని జనసేన పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని నల్లరేగులపాలెం, నారపాడు, బాటజంగాలపాలెం, అసకపల్లి, పైడివాడఅగ్రహారం, గొటివాడ, అమృతపురం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఓటేసే ముందు ఒకసారి ఆలోచించాలని ఓటు వేయాలని కోరారు. విచ్చిన్నకర పార్టీకి మరోసారి ఓటేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాలు శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లి 13న జరిగే ఎన్నికల్లో గాజుగ్లాసు గుర్తుపై తనకు, కమలం గుర్తుపై ఓటు వేసి సీఎం రమేశ్‌లను గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూటమి నేతలు బాబూరావు, ఇందలి రమణ, పడాల శ్రీను, పోతల శ్రీను, దుర్గినాయుడు, అప్పలరాజు, కన్నారావు, గండి ముత్యాలనాయుడు, సాలాపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


బాటజంగాలపాలెంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు


ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పంచకర్ల రమేష్‌బాబు తనయుడు రంగనాథ్

పంచకర్ల తనయుడు ఎన్నికల ప్రచారం

పరవాడ, మే 9 : మండలంలోని గొన్నవానిపాలెంలో బుధవారం రాత్రి జనసేన పెందుర్తి అసెంబ్లీ అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు తనయుడు రంగనాథ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో జనసేన అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పంచకర్ల రమేశ్‌బాబుకు గాజు గ్లాసు గుర్తుపైన, బీజేపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్‌కు కమలం గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జనసేన మహిళా విభాగం నాయకురాలు గొన్నా రమాదేవి, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

పరవాడ, మే 9 : స్థానిక సబ్‌స్టేషన్ కూడలిలో రహదారికి అడ్డంగా పడి ఉన్న చెట్టు కొమ్మ కారణంగా ప్రమాదం పొంచి ఉంది. గత శుక్రవారం రాత్రి రహదారి పక్కన ఉన్న మర్రిచెట్టు కొమ్మ విరిగిపడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో వాహనదారులే సగం వరకు చెట్టు కొమ్మలను తొలగించారు. అయితే మిగిలిన మోడు మాత్రం రహదారికి అడ్డంగా ఉండిపోయింది. దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశముంది. అధికారులు ఆ మోడును తొలగించలేదు సరికదా ఎటువంటి హెచ్చరిక బోర్డును కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో రాత్రి వేళల్లో అటుగా రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. ప్రమాదకరంగా ఉన్న చెట్టుకొమ్మను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.


రహదారిపై అడ్డంగా పడి ఉన్న చెట్టుకొమ్మ

పాయకరావుపేటలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతల ప్రచారం


చెక్కానగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కూటమి నేతలు

పాయకరావుపేట, మే 9 : ఎన్డీఏ కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను అన్నారు. గురువారం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పట్టణంలోని చక్కానగర్, దేవీనగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల వలన కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల నమూనా బ్యాలెట్ పత్రాలను అందజేసి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని వంగలపూడి అనితకు సైకిల్ గుర్తుపైన, బీజేపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం.రమేశ్‌కి కమలం గుర్తుపైనా ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పల్లా విలియంకేరి, గొడవర్తి భాస్కరచౌదరి, పెదిరెడ్డి పండు, వేములపూడి అప్పారావు, గుల్లా నాగరాజు, సీహెచ్.పేర్రాజు, ముంజులూరి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. అదేవిధంగా దేవీనగర్‌లో టీడీపీ నాయకులు యాళ్ల వరహాలబాబు, మజ్జూరి నారాయణరావు, గూటూరు శ్రీనివాసరావు, జనసేన పట్టణ అధ్యక్షుడు అచంట దొర ప్రచారాన్ని చేశారు.

కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి

» జనసేన అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ


మాట్లాడుతున్న జనసేన అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ

అనకాపల్లి రూరల్, మే 9 : రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని జనసేన అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. మండలంలోని ఎరుకువానిపాలెం, రాజుపాలెం, గొర్లివానిపాలెం, వల్లూరు ప్రాంతాల్లో గురువారం ఆయన పర్యటించారు. తనను గెలిపించాలని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

గర్భిణులకు పోషకాహారం పంపిణీ

పాయకరావుపేట రూరల్, మే 9: మండలంలోని మంగవరం పీహెచ్‌సీలో గురువారం సత్యవరం, మంగవరం వాసవీ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో గర్భిణులకు పోషకాహారం పంపిణీ చేశారు. ప్రతీ నెలా 9వ తేదీన పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల నుంచి గర్భిణులు వైద్య పరీక్షల నిమిత్తం పీహెచ్‌సీకి వస్తుంటారు. వీరికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా దాతలు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ పి.సతీష్, బి.వీరబాబు, బీవీ.నాగేశ్వరరావు, క్లబ్ ఇన్‌చార్జి పి.నవీన్ కుమార్, వంకాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే వైసీపీ లక్ష్యం

» వైవీ సుబ్బారెడ్డి, బొత్స సత్యనారాయణ


సభలో మాట్లాడుతున్న బొత్స సత్యనారాయణ

అనకాపల్లి టౌన్, మే 9 : ప్రజా సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని వైసీపీ రీజనల్ ఇన్‌చార్జి వైవీ సుబ్బారెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక విజయరామరాజుపేటలో వైసీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. అవినీతికి తావులేకుండా పరిపాలన అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్‌లను గెలిపించాలని వారు కోరారు. అసెంబ్లీ అభ్యర్థి భరత్‌కుమార్ మాట్లాడుతూ తనను గెలిపిస్తే తక్కువ కాలంలో అనకాపల్లిలో పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. సభలో ఎంపీ డాక్టర్ బీవీ సత్యవతి, కార్పొరేటర్ మందపాటి సునీత,వైసీపీ నేతలు పాల్గొన్నారు.

108 వాహన సిబ్బందికి 'శ్రీస్ఫూర్తి' వితరణ

పాయకరావుపేట, మే 9 : మండలంలో సేవలందిస్తున్న 108 వాహన సిబ్బందికి శ్రీస్ఫూర్తి ఫౌండేషన్ స్టాండింగ్ ఫ్యాన్ అందజేసింది. గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 108 పైలట్ రాముకి ఫౌండేషన్ ప్రతినిధులు కె.సతీష్, ఎస్.గంగాధర్, టి.బాబీ చేతుల మీదుగా స్టాండింగ్ ఫ్యాన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

'రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఖాయం'


టీడీపీలో చేరిన వారితో సాయికృష్ణ

మునగపాక (తుమ్మపాల), మే 9: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ అన్నారు. గురువారం మునగపాక గ్రామానికి చెందిన నెయ్యిల కులస్థులు టీడీపీలో చేరడంతో వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు దాడి మునిలినాయుడు, టెక్కలి పరుశురామ్, మొల్లేటి సత్యనారాయణ, దాడి శివ, పెంటకోట శ్రీరామ్మూర్తి, బీలా స్రవంతి పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో రోడ్లపై మురుగు నీరు

» దోమలు, దుర్గంధంతో జనం ఇబ్బందులు
» పట్టించుకోని అధికారులు

అచ్యుతాపురం, మే 9: అచ్యుతాపురం జంక్షన్‌లో మురుగు నీరు నిల్వ ఉండిపోవడంతో స్థానికులతో పాటు పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతం మోసయ్యపేట పంచాయతీ పరిధిలో ఉంది. మోసయ్యపేటలో గల మురుగు నీరంతా రోడ్డుపైకి వచ్చి నిలిచిపోవడంతో విపరీతమైన దుర్గంధం వెదజల్లుతోంది. దీనికి తోడు విపరీతంగా దోమలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అచ్యుతాపురం జంక్షన్ వాహనాల రాకపోకలతో పాటు పాదచారులతో రద్దీగా ఉంటుంది. వీరంతా ఈ రోడ్డు గుండా వెళ్లాలంటే ముక్కు మూసుకోవలసి వస్తోంది. పంచాయతీ పాలకవర్గంగాని, అధికారులు కాని పట్టించుకోవడం లేదు. సరైన డ్రైనేజీ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొంది. తాత్కాలికంగానైనా మురుగు నీరు పోయే ఏర్పాట్లు చేయాలని ఈప్రాంతీయులు కోరుతున్నారు.

మేటి నగరంగా విశాఖ

... 5వ పేజీ తరువాయి

జీవితాలతో పాటు కుటుంబాలను ఛిద్రం చేస్తున్న గంజాయి విక్రయదారులపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. విశాఖలో ఐటీని ప్రమోట్ చేసి అనేక కంపెనీలు తీసుకువస్తామని, తద్వారా పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టిస్తామన్నారు. సర్వీస్ సెక్టార్, ఉత్పత్తి రంగాలను ప్రోత్సహిస్తామని, మొత్తగా ఐదేళ్లలో రెండు నుంచి మూడు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విశాఖపట్నానికి మెట్రో రైలు ప్రాజెక్టు తీసుకువచ్చానని, టెండర్లు పిలిచే దశలో ప్రభుత్వం మారడంతో జగన్ దానిని మూలన పడేశారని ఆరోపించారు. వచ్చేనెలలో కేంద్రంలో ఏర్పడనున్న నరేంద్రమోదీ ప్రభుత్వం సాయంతో మెట్రో రైలును విశాఖకు తీసుకువస్తామన్నారు. విశాఖలో రైల్వేజోన్ ఏర్పాటుకు భూములు ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం దురదృష్టకరమన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు మంత్రి బొత్స సత్యనారాయణ ఏకంగా ప్రధానిపై ఆరోపణలు చేస్తున్నారని..ఆయన గురించి మాట్లాడేంత స్థాయి నీకుందా అని బొత్సపై మండిపడ్డారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి మాట్లాడకుండా నీతో చెప్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

దోచుకునేందుకే బొత్స రాక

బొత్స కుటుంబం రాజకీయాల్లో ఉండి విజయనగరాన్ని దోచుకున్నారని, ప్రస్తుతం విశాఖను దోచుకునేందుకు తన భార్యను ఇక్కడ ఎంపీ అభ్యర్థిగా పోటీకి నిలిపారని చంద్రబాబు ఆరోపించారు. ఐదేళ్లుగా విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి ఉత్తరాంధ్రను దోచుకుంటున్నా కేవలం మంత్రి పదవి కోసమే బొత్స పల్లెత్తు మాట అనలేదని ఆరోపించారు. ఎమ్మెల్యే టికెట్ లభించడంతో కళ్లల్లో ఆనంద బాష్పాలు రాల్చిన బొత్స..ఈ ఎన్నికల్లో ఓడిన తరువాత ఏడ్చుకోవడం ఖాయమని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

కాలుష్య నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక

విశాఖ పోర్టు కారణంగా నగరంలో బొగ్గు ధూళి రేగి ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతోందని చంద్రబాబు ఆందోళన వ్యక్తంచేశారు. పోర్టు కాలుష్యం నియంత్రించేందుకు గతంలోనూ పలు చర్యలు తీసుకున్నామని, ఈసారి కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు సమగ్ర ప్రణాళిక అమలు చేస్తామన్నారు. ప్రధాని నరేంద్రమోదీ దేశంలో నాలుగు కోట్ల ఇళ్లు మంజూరుచేశారని, అందులో నుంచి విశాఖకు భారీగా ఇళ్లు తీసుకువస్తామన్నారు. గతంలో విశాఖలో 65 శాతం మాత్రమే పోలింగ్ జరిగిందని, ఈనెల 13న జరగనున్న పోలింగ్‌లో 95 శాతం మంది ఓటేయాలని చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. ఎండ ఉందని ఇంట్లో కూర్చుంటే మీ జీవితం..మీ బిడ్డల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. ఓటు ద్వారానే మనందరి భవిష్యత్తు బాగుపడుతుందన్నారు. ఓటు వేయకపోతే ప్రభుత్వాలను అడిగే హక్కు ఉండదని స్పష్టంచేశారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి మార్పునకు నాంది పలకాలని పిలుపునిచ్చారు.

'దేశంలో విద్వేషాలను సృష్టించే బీజేపీని ఓడించాలి'

అనకాపల్లి టౌన్, మే 9 : దేశంలో విద్వేషాలను సృష్టించే బీజేపీని ఓడించాలని సీపీఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ కోరారు. దొడ్డి రామునాయుడు భవనంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అయోధ్య తలుపులు మూసేస్తారని ప్రధాని మోదీ చెప్పడాన్ని ఆయన ఖండించారు. ఇప్పటివరకు జరిగిన ఎన్నికలను పరిశీలించిన బీజేపీ రోజురోజుకి ప్రజల నుంచి ఆదరణ తగ్గుతున్న కొలది ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రధాని, అమిత్‌షాలు మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. సమావేశంలో కాళ్ల తేలయ్యబాబు, బుగిడి నూకఅప్పారావు పాల్గొన్నారు.

స్పీడు బ్రేకర్లకు రంగులు వేయాలి

పరవాడ, మే 9 : మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో ప్రాథమిక పాఠశాల, బొంకులదిబ్బవీధి వద్ద ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లకు రంగులు వేయాలని స్థానికులు కోరుతున్నారు. స్పీడ్ బ్రేకర్లకు రంగులు వేయకపోవడంతో రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనదారులు వాటిని గుర్తించక ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటీవల తరచూ ఇటువంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఆర్అండ్‌బీ అధికారులు తక్షణమే స్పందించి స్పీడ్ బ్రేకర్లకు రంగులు వేయించాలని కోరుతున్నారు.

కూటమి అభ్యర్థుల విజయం తథ్యం

- ఎంపీగా ఎన్నికైతే పారిశ్రామికంగా ఈ ప్రాంతం అభివృద్ధి
- నాతవరం ప్రచార సభలో సీఎం రమేష్
- చెరకు ఫ్యాక్టరీలను తెరిపించేందుకు కృషి : అయ్యన్న



నాతవరంలో సీఎం రమేష్, అయ్యన్నలను సత్కరిస్తున్న అభిమానులు

నాతవరం, మే 9 : ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకే పట్టం కట్టాలని ప్రజలు ఎప్పుడో నిర్ణయం తీసుకున్నారని కూటమి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నాతవరంలో గురువారం ఏర్పాటైన భారీ బహిరంగ సభలో మాట్లాడారు. ప్రధాని మోదీ ప్రతినిధిగా తాను వచ్చానని, ఎంపీగా ఎన్నికైతే ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి, నర్సీపట్నం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ల్యాండ్ టైటిల్ యాక్టు తీసుకువచ్చి రైతుల భూములను తాకట్టు పెట్టడానికి జగన్‌మోహన్‌రెడ్డి చూస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాల్సిందిగా పిలుపునిచ్చారు. సీఎం రమేష్ సహకారంతో జిల్లాలో మూతపడ్డ చెరకు ఫ్యాక్టరీలను తెరిపించేందుకు కృషి చేస్తానన్నారు. బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ భువనేశ్వర్ కలికి, సినీ నటుడు, జనసేన నాయకుడు పృథ్వీరాజ్, మాజీ ఎమ్మెల్యే బోళం ముత్యాల పాప, ఎన్ఆర్ఐ శెట్టి సతీష్, కూటమి నాయకులు నందిపల్లి వెంకటరమణ, కరక సత్యనారాయణ, లాలం అచ్చిరాజు, పారుపల్లి కొండబాబు ఎస్.విజయ్‌కుమార్, రాజాన వీరసూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాతవరానికి చెందిన వైసీపీ నాయకులు, వలంటీర్లు టీడీపీలో చేరారు.

మాకవరపాలెం : రాష్ట్రంలో అరాచక పాలనకు ముగింపు పలికే ముహూర్తం ఆసన్నమైందని టీడీపీ నర్సీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి అయ్యన్నపాత్రుడు అన్నారు. మాకవరపాలెంలో గురువారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. మద్యపాన నిషేధం అని జగన్ ప్రజలను మోసం చేశారన్నారు. ఇసుక, మట్టి దోపిడీ ఎక్కువైందన్నారు. ప్రజల కష్టాలు తీరేందుకు ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. మాజీ ఎంపీపీ రుత్తల చిన్నయ్యమ్మ, మాజీ జడ్పీటీసీ రుత్తల శేషుకుమార్, టీడీపీ నాయకుల ఆర్వై పాత్రుడు, అల్లంపల్లి రమణ, ఇట్టం శెట్టి సూరిబాబు, సర్పంచ్ అల్లంపల్లి శిరీషా, ఉప సర్పంచ్ లాలం రాము, జనసేన నాయకుడు రుత్తల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

13 నుంచి గోవాడ షుగర్స్ వెంకన్న ఆలయంలో తిరు కల్యాణోత్సవాలు

- ముహూర్తపు రాటతో శ్రీకారం చుట్టిన ఎండీ సన్యాసినాయుడు



ముహూర్తపు రాటోత్సవంలో గోవాడ షుగర్స్ ఎండీ సన్యాసినాయుడు తదితరులు

చోడవరం, మే 9 : గోవాడ షుగర్స్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 13నుంచి తిరు కల్యాణోత్సవాలు ప్రారంభం కానున్నట్టు షుగర్స్ ఫ్యాక్టరీ ఎండీ వి.సన్యాసినాయుడు తెలిపారు. ఇందుకు సంబంధించి గురువారం ఆలయంలో ముహూర్త రాటను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ఈ వేడుక ప్రారంభమై ఈనెల 24 వరకూ జరుగుతాయని వివరించారు. ఈ రాటోత్సవంలో షుగర్స్ ఫ్యాక్టరీ గుర్తింపు కార్మిక సంఘం నాయకులు కేవీవీఎస్ భాస్కరరావు, శ్రీనివాసరాజు తదితరులతో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

మాడుగుల నియోజకవర్గంలో భారీ వర్షం

- ఈదురు గాలులకు పలు చోట్ల విరిగిపడిన చెట్ల కొమ్మలు
- మాడుగుల మోదమాంబ కాలనీ సమీపంలో నేలకొరిగిన స్తంభం



పోతురాజు బాబు ఆలయు సమీపంలో నేలకొగిన విద్యుత్ స్తంభం

మాడుగుల/చీడికాడ/దేవరాపల్లి, మే 9 : వాతావరణంలో మార్పుల కారణంగా నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో గాలులతో కూడిన భారీవర్షం కురిసింది. దీంతో అంతటా ఒక్కసారిగా చల్లబడింది. మాడుగుల మండలంలో బుధవారం అర్ధరాత్రి ఈదురు గాలులతో భారీ వర్షం పడింది. ఈ ధాటికి ఎక్కడికక్కడ చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. మాడుగులలోని మోదమాంబ కాలనీ మీదుగా సాగరం వెళ్లే రోడ్డులోగల పోతురాజు బాబు ఆలయ సమీపంలో విద్యుత్ స్తంభం నేలకొరిగింది. అయితే రాత్రి ఈ ఘటన జరగడంతో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. గురువారం సాయంత్రం కూడా ఓ మోస్తరు వర్షం కురిసింది. అలాగే, చీడికాడ మండలంలో గురువారం వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ తీవ్రత కొనసాగినప్పటికీ సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారి వర్షం పడడంతో అంతటా చల్లబడింది. అదేవిధంగా దేవరాపల్లిలో గురువారం రాత్రి మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ కొనసాగినప్పటికీ రాత్రి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. గాలులతో కూడి వర్షం పడడంతో ఎన్నికల ప్రచారంలో ఉన్న నాయకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

నేడు సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనం

- గవరపాలెం ఆలయంలో ఏర్పాట్లు పూర్తి



సింహాద్రి అప్పన్న

అనకాపల్లి టౌన్, మే 9: స్థానిక గవరపాలెం దిబ్బవీధిలోని వరహాలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. అధిక సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు మళ్ల రామచంద్రరావు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం వేకువజామున రెండు గంటలకు స్వామివారికి మేలుకొలుపు నిర్వహిస్తామని, రెండున్నర గంటలకు చందనం ఒలుపు కార్యక్రమం చేపడతామని రామచంద్రరావు తెలిపారు. వేకువజామున నాలుగు గంటల నుంచి భక్తులకు స్వామివారి నిజరూప దర్శనం కల్పిస్తామన్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు స్వామివారి నిజరూప దర్శనం భక్తులకు అందుబాటులో ఉంటుందన్నారు. ఐదు గంటలకు పంచామృతాభిషేకాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం 108 కలశాలతో సహస్ర కలశాభిషేకం నిర్వహించిన అనంతరం స్వామివారికి తొలి విడత చందనాన్ని సమర్పిస్తామని ఆయన తెలిపారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

- చోడవరం టీడీపీ అభ్యర్థి రాజు



ప్రచారంలో మాట్లాడుతున్న తాతయ్యబాబు, చిత్రంలో అభ్యర్థి రాజు

బుచ్చెయ్యపేట, మే 9 : చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కూటమి చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కేఎస్ఎన్ఎస్ రాజు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి వడ్డాదిలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. అవినీతి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిందిగా ఓటర్లకు పిలుపునిచ్చారు. ఒక్క చాన్సు అంటూ గెలిచిన ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చోడవరం నియోజకవర్గ అభివృద్ధిని తుంగలోకి తొక్కారని మండిపడ్డారు. చోడవరం అసెంబ్లీ అభ్యర్థిగా తనను, అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. ఈ ర్యాలీలో విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, కూటమి పార్టీల నాయకులు, దొండా సన్యాసిరావు, దొండా నరేష్, శిరిగిరిశెట్టి శ్రీరామూర్తి, దాడి సూర్యనాగేశ్వరరావు, సయ్యపురెడ్డి నవీన్, దాడి గోవింద, వీర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికలు నిర్వహణ

- సెక్టార్, రూట్ ఆఫీసర్ల సమావేశంలో కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, చిత్రంలో ఎస్పీ

నర్సీపట్నం, మే 9 : సార్వత్రిక ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని, ఎక్కడా ఏ చిన్నపాటి తప్పిదం లేకుండా అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్‌శెట్టి సూచించారు. నియోజవర్గంలోని తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్ఐలు, సెక్టార్, రూట్ ఆఫీసర్లతో గురువారం ఇక్కడ ఏర్పాటైన సమావేశంలో మాట్లాడారు. అంతా సమన్వయంతో, నిబద్ధతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించాలన్నారు. పోలింగ్‌కు ముందు రోజు, పోలింగ్ తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జిల్లా ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ పోలింగ్ సందర్భంగా శాంతిభద్రల సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నియోజవర్గంలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమించేవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో నర్సీపట్నం ఆర్డీవో, నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ హెచ్‌వీ జయరాం, డీఎస్పీ జీఆర్ఆర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

చల్లని వాతావరణంలో చకచకా ఉపాధి పనులు



పాలగెడ్డ కాలువ వద్ద వేకువజామున కూలీల ఉపాధి పనులు

మాడుగుల, మే 9 : మండుతున్న ఎండల కారణంగా ఉపాధి హామీ పథకం కూలీలు వేకువజాము ఐదున్నర గంటల సమయానికే పని ప్రదేశాలకు చేరుతున్నారు. వేసవి కావడంతో ఉదయం తొమ్మిది గంటల నుంచే భానుడు భగభగమండుతుండడంతో ఉష్ణ తాపం నుంచి తట్టుకునేందుకు చకచకా వారికి కొలతల ప్రకారం ఇచ్చిన పనులను పూర్తి చేసి ఇంటిముఖం పడుతున్నారు. ఇదిలావుంటే, గత రెండు రోజులుగా అడపా దడపా వర్షాలు కురుస్తుండడంతో వాతావరణం చల్లగా ఉన్నప్పటికీ గురువారం ఉద యం గంటలకే మాడుగుల శివారులో పాలగెడ్డ కాలువ వద్ద పనులను చేపట్టేందుకు ఉపాధి కూలీలు క్యూ కట్టారు.

ఆర్‌బీకేల్లో అపరాల విత్తనాలు కరువు

- వర్షాలు కురుస్తున్నందున అందుబాటులో ఉంచాలని రైతులు వేడుకోలు

రావికమతం, మే 9 : ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున సాగుకు అవసరమైన పెసర, మినుము , జనుము విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి అనంతరం దమ్ములకు ముందు రైతులు పెసర, మినుము, జనుము విత్తనాలను విత్తుతుంటారు. ఈ పంటల అనంతరం దమ్ములు చేసి, వరినాట్లు వేస్తారు. ఇందుకుగాను ఏటా రైతు భరోసా కేంద్రాల ద్వారా వ్యవసాయ శాఖ రైతులకు అవసరమైన ఈ అపరాల విత్తనాలను మార్చి, ఏప్రిల్‌లోనే రాయితీపై సరఫరా చేస్తుండేది. కానీ ఈ ఏడాది అపరాలు సరఫరాలేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. కురుస్తున్న వర్షాలకు సకాలంలో విత్తుకోవడా నికి విత్తనాలు లేకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు ఈ సమస్యపై తక్షణమే స్పందించాల్సిందిగా అంతా కోరుతున్నారు. ఈ సమస్యను మండల వ్యవసాయాధికారిణి డి.రూప వద్ద ప్రస్తావించగా, ఈ ఏడాది పది క్వింటాళ్ల మినుములు, పెసలు విత్తనాలకు, ఐదు వందల కిలో జనుము విత్తనాలకు ప్రతిపాదనలు పంపామన్నారు.

డీహెచ్‌టీడీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పాయకరావుపేట, మే 9: దేశంలో ప్రముఖ విద్యా సంస్థ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ(ఐఐహెచ్) కళాశాలలో డిప్లొమా ఇన్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ డిజైనింగ్ కోర్సులో ప్రవేశానికి ఆసక్తి గల అభ్యర్థులను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా చేనేత,జౌళి అధికారి ఆర్‌వీ.మురళీకృష్ణ తెలిపారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలో ఉన్న ఐఐహెచ్ కళాశాలలో ఈ ఏడాది లేటరల్ ఎంట్రీ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ రెండు, మూడు సంవత్సరాల డిప్లొమా కోర్సులలో చేరేందుకు పదవ తరగతి పాసై ఉండాలన్నారు. 23 సంవత్సరాలలోపు వయస్సు ఉండి, ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 1వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇతర వివరాలకు సెల్ నం.93999 36872, 98661 69908, 90102 43054లతో సంప్రదించాలని ఆయన తెలిపారు.

నేడు నర్సీపట్నంలో కూటమి అభ్యర్థులు భారీ ర్యాలీ

- విజయవంతానికి అయ్యన్నపాత్రుడు పిలుపు



మాట్లాడుతున్న అయ్యన్న, చిత్రంలో సీఎం రమేష్

నర్సీపట్నం, మే 9 : పట్టణంలో శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు విజయవంతం చేయాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. గురువారం ఇక్కడ సినీ నటుడు, జనసేన నాయకుడు పృథ్వీరాజ్‌తో కలిసి రోడ్ షోకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కూటమి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీబీఎం కాంపౌండ్ నుంచి శ్రీకన్య కూడలి వరకు సీఎం రమేశ్, నటుడు పృథ్వీరాజ్‌తో కలిసి ర్యాలీ చేపట్టి, అక్కడ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్ మాట్లాడుతూ ప్రజలంతా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నటుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ ప్రజలు నియోజకవర్గంలో అభివృద్ధి చేసే నాయకుడ్ని కోరుకుంటున్నారన్నారు. బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ పార్లమెంట్ సభ్యుడు భువనేశ్వర్ కలిత మాట్లాడుతూ దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రధాని మోదీ లక్ష్యమన్నారు.

వైసీపీ నుంచి పలువురు టీడీపీలో చేరిక



నృసింహ గజపతినగరం సర్పంచ్ లక్ష్మికి టీడీపీ కండువా కప్పుతున్న మాడుగు అభ్యర్థి బండారు

దేవరాపల్లి, మే 9 : మండలంలోని నృసింహ గజపతినగరం సర్పంచ్ చిరికి లక్ష్మి, నారాయణరావు దంపతులు గురువారం టీడీపీలో చేరారు. వీరికి మాడుగుల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, చెరకాన సూర్యనారాయణ, రెడ్డి బలరాం తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల రూరల్ : వీరనారాయణంలో వైసీపీ నుంచి పలువురు టీడీపీ, జనసేనలో చేరారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు వీరికి కండువాలు కప్పి ఆహ్వానించారు. టీడీపీ నాయకులు పైలా ప్రసాదరావు, అద్దిపల్లి జగ్గారావు, ఉండూరు దేముడు, పుప్పాల రమేశ్, సర్పంచ్ కొండ అప్పారావు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తులు

నర్సీపట్నం, మే 9 : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం గురువారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైనట్టు ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ డి.శ్రీనివాసాచారి తెలిపారు. జూన్ పదో తేదీ వరకు ఐటీఐ వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. జూన్ పదో తేదీన సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని వివరించారు. దరఖాస్తులో తెలిపిన అభ్యర్థుల మొబైల్ నంబరు, ఈమెయిల్ ఐడీ ఎట్టిపరిస్థితిలో మార్చకూడదని స్పష్టం చేశారు. ఆధార్ వివరాలు, పదో తరగతి సర్టిఫికెట్ వివరాలు సరిపోవాలని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు జూన్ పదో తేదీన రిజిస్ట్రేషన్ ఐడీ స్లిప్ ప్రింట్ తీసుకొని, అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలతో సమీపంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలకు వెళ్లి సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు.

ఎనిమిది మంది వలంటీర్లు రాజీనామా

రోలుగుంట, మే 9 : ఎంకేపట్నం గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న ఎనిమిది మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. సదరు పత్రాలను పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్‌కు అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడానికి, ఎమ్మెల్యే ధర్మశ్రీకి మద్దతుగా పనిచేయడానికి రాజీనామా చేసినట్టు వెల్లడించారు.

పాత కక్షలతో ముగ్గురిపై దాడి

నర్సీపట్నం అర్బన్, మే 9 : పాత కక్షల కారణంగా ముగ్గురిపై కర్రతో దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు రూరల్ ఎస్ఐ భీమరాజు తెలిపారు. ఇందుకు సంబంధించి ఆయన కథనం ప్రకారం వివరాలివి. చెట్టుపల్లి గ్రామానికి చెందిన కరణం రాజులమ్మ వద్ద అదే గ్రామానికి చెందిన కరణం రాజబాబు జీడితోటను లీజుకు తీసుకున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం అతడు తోటలో పిక్కలు ఏరుతుండగా, అదే గ్రామానికి చెందిన కలిమి పరశురాం పాతకక్షల కారణంగా రాజుబాబుతో పాటు మరో ఇద్దరిపై కర్రతో దాడి చేసినట్టు ఫిర్యాదు అందిందని ఎస్ఐ చెప్పారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	133.00
లైవ్ ధర	153.00
విత్ స్కిన్	276.00
స్కిన్ లెస్	286.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	540
విజయనగరం	544
శ్రీకాకుళం	544

మేటి నగరంగా విశాఖ

... 5వ పేజీ తరువాయి

జీవితాలతో పాటు కుటుంబాలను ఛిద్రం చేస్తున్న గంజాయి విక్రయదారులపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. విశాఖలో ఐటీని ప్రమోట్ చేసి అనేక కంపెనీలు తీసుకువస్తామని, తద్వారా పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టిస్తామన్నారు. సర్వీస్ సెక్టార్, ఉత్పత్తి రంగాలను ప్రోత్సహిస్తామని, మొత్తగా ఐదేళ్లలో రెండు నుంచి మూడు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విశాఖపట్నానికి మెట్రో రైలు ప్రాజెక్టు తీసుకువచ్చానని, టెండర్లు పిలిచే దశలో ప్రభుత్వం మారడంతో జగన్ దానిని మూలన పడేశారని ఆరోపించారు. వచ్చేనెలలో కేంద్రంలో ఏర్పడనున్న నరేంద్రమోదీ ప్రభుత్వం సాయంతో మెట్రో రైలును విశాఖకు తీసుకువస్తామన్నారు. విశాఖలో రైల్వేజోన్ ఏర్పాటుకు భూములు ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండడం దురదృష్టకరమన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు మంత్రి బొత్స సత్యనారాయణ ఏకంగా ప్రధానిపై ఆరోపణలు చేస్తున్నారని...ఆయన గురించి మాట్లాడేంత స్థాయి నీకుందా అని బొత్సపై మండిపడ్డారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి మాట్లాడకుండా నీతో చెప్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

దోచుకునేందుకే బొత్స రాక

బొత్స కుటుంబం రాజకీయాల్లో ఉండి విజయనగరాన్ని దోచుకున్నారని, ప్రస్తుతం విశాఖను దోచుకునేందుకు తన భార్యను ఇక్కడ ఎంపీ అభ్యర్థిగా పోటీకి నిలిపారని చంద్రబాబు ఆరోపించారు. ఐదేళ్లుగా విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి ఉత్తరాంధ్రను దోచుకుంటున్నా కేవలం మంత్రి పదవి కోసమే బొత్స పల్లెత్తు మాట అనలేదని ఆరోపించారు. ఎమ్మెల్యే టికెట్ లభించడంతో కళ్లల్లో ఆనంద బాష్పాలు రాల్చిన బొత్స..ఈ ఎన్నికల్లో ఓడిన తరువాత ఏడ్చుకోవడం ఖాయమని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

కాలుష్య నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక

విశాఖ పోర్టు కారణంగా నగరంలో బొగ్గు ధూళి రేగి ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతోందని చంద్రబాబు ఆందోళన వ్యక్తంచేశారు. పోర్టు కాలుష్యం నియంత్రించేందుకు గతంలోనూ పలు చర్యలు తీసుకున్నామని, ఈసారి కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు సమగ్ర ప్రణాళిక అమలు చేస్తామన్నారు. ప్రధాని నరేంద్రమోదీ దేశంలో నాలుగు కోట్ల ఇళ్లు మంజూరుచేశారని, అందులో నుంచి విశాఖకు భారీగా ఇళ్లు తీసుకువస్తామన్నారు. గతంలో విశాఖలో 65 శాతం మాత్రమే పోలింగ్ జరిగిందని, ఈనెల 13న జరగనున్న పోలింగ్‌లో 95 శాతం మంది ఓటేయాలని చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. ఎండ ఉందని ఇంట్లో కూర్చుంటే మీ జీవితం...మీ బిడ్డల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. ఓటు ద్వారానే మనందరి భవిష్యత్తు బాగుపడుతుందన్నారు. ఓటు వేయకపోతే ప్రభుత్వాలను అడిగే హక్కు ఉండదని స్పష్టంచేశారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి మార్పునకు నాంది పలకాలని పిలుపునిచ్చారు.

'మలేరియా ప్రబలకుండా అప్రమత్తం కావాలి'



రికార్డులు తనిఖీ చేస్తున్న మలేరియా విభాగం అధికారి ప్రసాదరావు

దేవరాపల్లి, మే 9 : ప్రస్తుత సీజన్‌లో దోమల కారణంగా మలేరియా ప్రబలకుండా అంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అల్లూరి సీతారామరాజు జిల్లా మలేరియా విభాగం అధికారి బీవీఎస్ ప్రసాదరావు సూచించారు. పినకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలు గ్రామాల్లో జరుగుతున్న దోమల మందు స్ప్రేయింగ్‌ను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడివారికి దోమ కాటువలన కలిగే అనర్థాలను వివరించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అంతకుముందు ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించారు. మలేరియా పాజిటివ్ కేసులు వచ్చిన చోట రక్తపూతలు సేకరించాలన్నారు. అనంతరం సిబ్బందితో సమావేశమయ్యారు.2027 నాటికి మలేరియా రహిత రాష్ట్రంగా చేయడమే అందరి లక్ష్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జి.వెంకటేష్, అసిస్టెంట్ మలేరియా అధికారి ఎ.జె.సత్యనారాయణ, ఎన్‌వీబీ డీసీపీ అధికారి శ్రీనివాసరావు, సబ్‌యూనిట్ అధికారి బాబూరావు, ఎంపీహెచ్‌ఈవో గంగరాజు, హెల్త్ ఎడ్యుకేటర్ రవిశర్మ తదితరులు పాల్గొన్నారు.

వేసవి రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, మే 9: వేసవి రద్దీని దృష్టిలో పెట్టుకుని విశాఖ, చెన్నై ఎగ్మోర్ మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను ప్రవేశపెడుతున్నట్టు సీనియర్ డీసీఎం కే సందీప్ తెలిపారు. 08577 నంబరు గల రైలు ఈనెల 13 నుంచి జూన్ 24 వరకు ప్రతి సోమవారం సాయంత్రం 5.35 గంటలకు విశాఖలో బయలుదేరి మంగళవారం ఉదయం 8.45కు చెన్నై ఎగ్మోర్ చేరుతుంది. తిరిగి ఈనెల 14 నుంచి జూన్ 25 వరకు ప్రతి మంగళవారం ఉదయం 10.30 గంటలకు చెన్నై ఎగ్మోర్‌లో బయలుదేరి బుధవారం ఉదయం తెల్లవారు 1.00 గంటలకు (మంగళవారం అర్ధరాత్రి) విశాఖ చేరుతుంది.

పూణే-భువనేశ్వర్-పూణే వయా విశాఖ

01047 నంబరు గల రైలు ఈనెల 11న (శనివారం) ఉదయం 11.30 గంటలకు పూణేలో బయలుదేరి మర్నాడు ఉదయం 9.50 గంటలకు విశాఖ, ఆదివారం సాయంత్రం 4.45 గంటలకు భువనేశ్వర్ చేరుతుంది. తిరిగి ఈనెల 12న (ఆదివారం) రాత్రి 9.25 గంటలకు భువనేశ్వర్‌లో బయలుదేరి సోమవారం ఉదయం తెల్లవారుజాము 3.50 గంటలకు విశాఖ, మంగళవారం ఉదయం 5.30 గంటలకు పూణే చేరుతుంది.

ముంబాయి-భువనేశ్వర్-ముంబాయి వయా దువ్వాడ

01049 నంబరు గల రైలు ఈనెల 11న (శనివారం) ఉదయం 11.05 గంటలకు ముంబాయిలో బయలుదేరి ఆదివారం సాయంత్రం 5.45 గంటలకు దువ్వాడ, సోమవారం తెల్లవారుజాము 1.45 గంటలకు భువనేశ్వర్ చేరుతుంది. తిరిగి ఈనెల 13న (సోమవారం) రాత్రి 11.00 గంటలకు భువనేశ్వర్‌లో బయలుదేరి మంగళవారం ఉదయం 6.45 గంటలకు దువ్వాడ, బుధవారం మధ్యాహ్నం 12.15 గంటలకు ముంబాయి చేరుతుంది.

భువనేశ్వర్, పూణే, ముంబాయి మధ్య ఒక ట్రిప్పు ప్రత్యేక రైళ్లు

విశాఖ మీదుగా భువనేశ్వర్- పూణే, వయాదువ్వాడ మీదుగా భువనేశ్వర్-ముంబాయి మధ్య ఒక ట్రిప్పు (రాను పోను) ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్టు సీనియర్ డీసీఎం సందీప్ తెలిపారు.